బుధవారం 13 సెప్టెంబర్ 2023 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సత్యాన్ని చంపేసి... ధర్మాన్ని చెరపట్టామని వైసీపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. అంతిమంగా గెలిచేది సత్యమే. మనం కాపాడిన ధర్మమే మనల్ని కాపాడుతుంది. కోపతాపాలు వద్దు.. సంయమనం పాటించండి. ప్రజల హక్కుల కోసమే నా పోరాటం. దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా ఆశయం. నేను ఏ తప్పు చేయలేదు. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

ఏపీలో 27 లక్షల దొంగ ఓట్లు : ఈసీ వెల్లడి 3

లోకేష్‌కు కుమారస్వామి ఫోన్ 15

# చంద్రబాబు భద్రతపై భయంగా ఉంది

## భువనేశ్వరి ఆందోళన

- నిత్యం రాష్ట్రం కోసమే పరితపించిన వ్యక్తి చంద్రబాబు
- చంద్రబాబు కట్టించిన భవనంలోనే ఆయన నిర్బంధాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం
- ప్రజల హక్కులు, స్వేచ్ఛకోసం పోరాడడమే నా భర్త చేసిన తప్పా?
- జైల్లో కూడా రాష్ట్ర భవిష్యత్తు గురించే చంద్రబాబు ఆలోచిస్తున్నారు
- రాష్ట్ర ప్రజలు తమ హక్కుల కోసం చంద్రబాబు పోరాటంలో చేయి కలపాలి

2



# సత్యమే గెలుస్తుంది... అధైర్య పడకండి

## అభిమానులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది: లోకేష్



- శ్రేణులు సంయమనం పాటించాలి
- సత్యాన్ని చంపేసి, ధర్మాన్ని చెరపట్టామని వైకాపా కాలకేయుల సంబరాలు
- శాంతియుత నిరసనలపై హత్యాయత్నం కేసులు జగన్ భయానికి నిదర్శనం

2

రాజమహేంద్రవరం చైతన్యరథం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై వర్గాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలు తీవ్ర ఆవేదనతో ఉన్నారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్ పరిణామాలు చూసి తట్టుకోలేక ఇప్పటి వరకు 25 మంది ప్రాణాలు కోల్పోవడంపై లోకేష్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ అభిమానులు,



## నేనే ముందుంటా.. పోరాడదాం: బాలకృష్ణ

- చంద్రబాబు అక్రమ అరెస్టుతో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను పరామర్శిస్తా
- టీడీపీ ఎన్నో సంక్షోభాలు చూసింది.. ఇప్పుడూ అధిగమిస్తాం
- ఎన్నికలు వచ్చేవరకు ఆగొద్దు.. హక్కుల కోసం, రాష్ట్రం కోసం కదలాల్సిన సమయం వచ్చింది
- చేతులు ముడుచుకొని కూర్చుంటే మన రాష్ట్రం ఇక సర్వనాశనమే
- జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి, చంద్రబాబుని 16 రోజులైనా జైల్లో పెట్టాలన్న దురుద్దేశంతోనే తప్పుడు కేసులు

4




3

బాబు గారికి తోడుగా... ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం. లోగో ఆవిష్కరించిన నేతలు

నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు

2

## స్కిల్ డెవలప్ మెంట్‌లో ఎలాంటి స్కామ్ లేదు

**చంద్రబాబు అరెస్ట్ అక్రమం**

ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసిన మాజీ ఏజీ దమ్మాలపాటి 8

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక

## 23 మంది మరణించడం బాధాకరం

వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి: అచ్చెన్నాయుడు



2

# చంద్రబాబు భద్రతపై భయంగా ఉంది



రాజమహేంద్రవరం చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు భద్రతపై తమకు భయంగా ఉందని ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్ అక్రమ కేసులో అరెస్టయి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని మంగళవారం కుటుంబ సభ్యులు భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి కలిశారు. అనంతరం భువనేశ్వరి మీడియాతో మాట్లాడుతూ...చంద్రబాబుకి జైలులో సౌకర్యాలు సరిగా లేవన్నారు. చంద్రబాబు భద్రతపై చాలా ఆందోళనగా ఉందన్నారు. నా భర్త ఈ రాష్ట్రం కోసం నిరంతరం తపించిన వ్యక్తి. రాష్ట్రం గురించి తప్ప కుటుంబం గురించి ఆలోచించకుండా పేదవారి కోసం పనిచేసిన నాయకుడు చంద్రబాబు. ఏపీని జాతీయ స్థాయిలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టేం దుకు రాత్రింబవళ్లు పనిచేసిన దార్శనికుడు. అలాంటి వ్యక్తిని వైసీపీ ప్రభుత్వం కక్షగట్టి అక్రమ కేసులో ఇరికించి జైలులో నిర్బంధిం చింది. చంద్రబాబు కట్టించిన జైలు భవనంలో నే ఆయన్ను నిర్బంధించడాన్ని మా కుటుంబం జీర్ణించుకోలేకపోతోందని భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, హక్కుల కోసం చంద్రబాబు పోరాడుతున్నారనే.. నేడు ఆయన్ను జైలులో పెట్టారు. జైలులో కూడా చంద్రబాబు రాష్ట్రం గురించే ఆలోచిస్తున్నారు. తనకు ఉన్న సౌకర్యాలు, ఆరోగ్యం, భద్రత విషయాల గురించి పట్టించుకోకుండా రాష్ట్రాని కి ఇంకేం చేయాలా అని ఆలోచిస్తున్నారు. ప్రజలు కూడా తమ హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం కోసం చంద్రబాబు చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని నేను కోరుతున్నాను. తెలుగుదేశంపార్టీ, కార్యకర్తలు, నాయకులు, రాష్ట్రప్రజలతో పాటు మా కుటుంబాన్ని చంద్రబాబు అరెస్టు తీవ్ర ఆవేదనకు గురి చేసింది. తెలుగుదేశంపార్టీని స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించారు. పేద, బడుగు, బలహీనవర్గాల వారి సంక్షేమం ధ్యేయంగా పెట్టిన టీడీపీ అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అండగానే నిలబడుతుంది.. నిలబెడతాం...మేమూ నిలబడతామని భువనేశ్వరి స్పష్టం చేశారు.



బాలాకృష్ణ చిన్న కూతురు తేజశ్విని, అల్లుడు శ్రీభరత్

### న్యాయాన్ని నిలబెట్టేందుకు అందరూ ముందుకు రావాలి

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేము ఏనాడూ ఒక్క ప్రభుత్వ కార్యాలయానికి గాని, రాష్ట్ర సచివాలయానికి గాని వెళ్లలేదు. నేడు ఆయన్ను చూడడానికి జైలుకు రావడం అత్యంత బాధాకరమైన విషయం.

చంద్రబాబుని చూసి బయటకు వస్తుంటే ఏదో కోల్పోయిన్నట్లుగా ఉంది. ఆత్మను అక్కడే విడిచి వస్తున్నట్లుగా ఉంది. రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలి. చంద్రబాబు చేస్తున్న పోరాటంలో చేయి చేయి కలిపి న్యాయాన్ని నిలబెట్టడానికి అందరూ బయటకు రావాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

## నారా లోకేష్‌ను కలిసిన జనసేన నేతలు



రాజమహేంద్రవరం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను జనసేన నేతలు కందుల దుర్గేష్, ప్రియా సౌజన్య, వేగుళ్ల లీలాకృష్ణ మంగళవారం రాజమహేంద్రవరంలో పరామర్శించారు. మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని, దుర్మార్గపాలనపై కలసి పోరాడుదామని జనసేన నేతలన్నారు.

### చంద్రబాబుకు సంపూర్ణ మద్దతు

చంద్రబాబు అరెస్టును జనసేన తీవ్రం గా ఖండిస్తోంది. స్కిల్ డెవలెప్మెంట్ కేసులో ఆధారాలు లేకుండా చంద్రబా బును సీఐడీ అరెస్టు చేసిందని, రాష్ట్రంలో జగన్ అరాచకపాలన సాగి స్తున్నారని మండిపడ్డారు. అరెస్టును ఖండించిన వారిపైనా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని, ఎన్నికల తర్వాత వైసీపీ భూస్థాపితం అవుతుం దన్నారు. టీడీపీ పిలుపునిచ్చిన బంద్ కు మద్దతు తెలిపి, బంద్ లో పాల్గొన్నందుకు జనసేన నేతలు, కార్యకర్తలకు లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. లోకేష్ ను కలిసిన వారిలో జనసేన నేతలు పితాని బాలకృష్ణ, అత్తి సత్యనారాయణ, బత్తుల బలరామకృష్ణ, శెట్టిబత్తుల రాజబాబు, చెరుకూరి రామారావు, తదితరులున్నారు.

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను తట్టుకోలేక

## 23 మంది మరణించడం బాధాకరం

**వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి: అచ్చెన్నాయుడు**

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌తో 23 మందికి పైగా అభిమానులు మృతి చెందడం అత్యంత బాధాకరమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు మంగళవారం ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రాజకీయ కక్షతో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసి, ప్రతిపక్షనేతగా వ్యవహరిస్తున్న ఆయన పట్ల జగన్ రెడ్డి ప్రభుత్వం అమానుషంగా వ్యవహరించిన తీరు, తదనంతర పరిణామాలతో మానసిక క్షోభకు గురై రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది గుండెపోటుతో మరణించడం బాధాకరం. చంద్రబాబు అక్రమ అరెస్ట్ వ్యవహారంలో ధర్మమే గెలుస్తుంది. ప్రజలు, టీడీపీ శ్రేణులు, అభిమానులు ఎవరూ భావోద్వేగాలకు గురికాకుండా సంయమనం పాటించాలి. మరణించిన వారి కుటుంబసభ్యులకు తెలుగుదేశం పార్టీ అన్ని విధాల అండగా నిలుస్తుంది. విధ్వంస పాలకుడితో సాగిస్తున్న ఈ సమరంలో ప్రజలే న్యాయనిర్ణేతలు. వచ్చే ఎన్నికల్లో రాక్షస ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పడం ఖాయమని స్పష్టం చేశారు.

## స్కిల్ డెవలప్ మెంట్‌లో ఎలాంటి స్కామ్ లేదు

**వీడియో విడుదల చేసిన డిజైన్ టెక్ కంపెనీ ఎండీ కన్వేల్కర్**



అమరావతి (చైతన్యరథం): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఒప్పందంలో ఎలాంటి స్కామ్ లేదని డిజైన్‌టెక్ కంపెనీ ఎండీ కన్వేల్కర్ స్పష్టం చేశారు. స్కామ్ జరిగిందని చంద్రబాబును అరెస్ట్ చేయడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానిం చారు. ఈ మొత్తం వ్యవహారాన్ని వివరిస్తూ కంపెనీ తరపున డిజైన్‌టెక్ కంపెనీ ఎండీ కన్వేల్కర్ ఓ వీడియో విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం మేరకు రూ.371 కోట్ల విలువైన మొత్తం సామగ్రిని సరఫరా చేశామని, సరఫరా చేసిన మొత్తం ఎక్విప్‌మెంట్‌కు సంబంధించిన డేటాను ఆయన తన వీడియోలో వివరించారు. పరికరాలు నాసిరకంగా ఉన్నా, రిపేరుకు వచ్చినా పూచీ తీసుకున్నామని, జీఎస్టీ స్కామ్ ఉందన్న ఆరోపణలు నిజం కాదని వెల్లడించారు. ఏపీ దర్యాప్తు సంస్థలు ఈ స్కామ్‌కు సంబంధించి తమతో సంప్రదించలేదని, ఏపీ నుంచి ఆడిటర్లను పంపితే పూర్తి లెక్కలు చూపుతామని కన్వేల్కర్ వీడియోలో వెల్లడించారు.

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌పై

## తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ నిరసనలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ని ఖండిస్తూ, ఆయన్ని తక్షణమే విడుదల చేయాలని ఆయనకు మద్దతుగా తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ శాంతియుత నిరసనలు చేపట్టారు. ఈ అక్రమ అరెస్ట్ కు నిరసనగా పెద్ద ఎత్తున తెలుగు ప్రొఫెషనల్స్ ఈ -మెయిల్ కాంపెయిన్ చేపట్టారు. ఈ మేరకు భారత రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, సుప్రీమ్ కోర్ట్ చీఫ్ జస్టిస్‌కి, కేంద్ర హోంమంత్రికి, జాతీయ, రాష్ట్ర మానవహక్కుల కమిషన్లకు ఈ -మెయిల్ రూపంలో 40 వేలకు పైగా అభ్యర్థనలను పంపించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై సరైన చర్య తీసుకునే విధంగా స్పందించించా ల్సిందిగా విన్నవించుకున్నారు. చంద్ర బాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆస్తి అని వారిని కాపాడుకోవడం మన బాధ్యత అని, "సేవ్ డెమోక్రసీ, సేవ్ ఏపీ" పేరుతో ప్లకార్డ్స్ పట్టుకుని తమ నిరసనని తెలియపరిచారు.

## సత్యమే గెలుస్తుంది... అధైర్య పడకండి

(మొదటి పేజి తరువాయి...)

ప్రజలు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని...అంతిమంగా సత్యమే గెలుస్తుందని నారా లోకేష్ అన్నారు. టీడీపీ అధినేత అరెస్టు అనేది జగన్ కక్ష పూరిత చర్య అని ఇప్పటికే దేశం అంతా గుర్తించిం దని.. అరెస్టుపై న్యాయం పోరాటం చేస్తున్నామని లోకేష్ అన్నారు. ఆధారాలు లేని కేసుతో వైసీపీ ఆడుతున్న డ్రామాకు త్వరలో తెరపడుతు ందిన లోకేష్ అన్నారు. ప్రజలు ఎవరూ భావోద్వేగాలకు గురికావద్దని... అంతా క్షేమంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు.

### నిరాహారదీక్ష చేస్తే హత్యాయత్నం కేసులా?

రాష్ట్రంలో అక్రమ కేసుల విషయంలో జగన్ ప్రభుత్వ పైత్యం పెరుగుతుందే తప్ప తగ్గడం లేదని నారా లోకేష్ అన్నారు. అధినేత అరెస్టుపై శాంతి యుత నిరసనలు చేసిన వారిపైనా హత్యాయత్నం కేసులు, నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం జగన్ ఫ్రస్టేషన్ కు, భయా నికి నిదర్శనం అన్నారు. శ్రీకాళహస్తిలో సామూహిక నిరాహార దీక్షకు దిగిన 16మంది టీడీపీ నాయకులపై హత్యాయత్నం కేసు పెట్టి రిమాండ్ కు పంపించడంపై లోకేష్ మండి పడ్డారు. నిరాహార దీక్షలకు, దిష్టిబొమ్మ దహనాలకు కేసులుపెట్టి రిమాండ్‌కు పంపే పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలో కూడా లేదని లోకేష్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల్లో ఉన్న ఆవేదన, ఆగ్రహం బయటకు కనపడ కుండా చేయడానికే ఈ అక్రమ కేసుల కుట్రలు అని లోకేష్ మండి పడ్డారు. పసుపు జండా చూసినా...పసుపు దళం గళం విన్నా జగన్‌కు వెన్నువణుకుతుందని..అందుకే నియంత నిర్ణయాలతో టీడీపీని కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారని నారా లోకేష్ మండి పడ్డారు.

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా

# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు

**బాబుతో నేను లోగో ఆవిష్కరించిన పార్టీ నేతలు**



అమరావతి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్, పార్టీ భవిష్యత్ కార్యచరణపై రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాల్లో టీడీపీ సమావేశాలు నిర్వహించింది. ఈ సందర్భంగా నేతలు చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు తిరిగి ప్రజా క్షేత్రంలోకి వచ్చేవరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. స్థానిక నాయకుల అభిప్రాయలు తీసుకుని వాటిపై తీర్మానాలు రూపొందించారు. ఈ సందర్భంగా బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రిలే నిరాహారదీక్షలు చేయాలని, రోజుకి ఒక మండలం చొప్పున అన్ని మండలాల నాయకులతో ఒక చోట సామూహిక నిరాహారదీక్షలు చేయాలని నిర్ణయించారు. అనంతరం చంద్రబాబు నాయుడుకి మద్దతుగా "బాబుతో నేను" అనే లోగోను నేతలు ఆవిష్కరించారు. సమావేశం అనంతరం నేతలు, కార్యకర్తలు బయటకు వచ్చి నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన నిర్వహించి మీడియాలో జగన్ సైకో చర్యల్ని ఎండగట్టారు. చిత్తూరు జిల్లాలో సమావేశం నిర్వహించినందుకు టీడీపీ నేతలకు పోలీసులు నోటీసులు అందించారు. మరో వైపు విశాఖపట్టణంలో నిరసన తెలుపుండగా పోలీసులు అడ్డుకుని నాయకులు, కార్యకర్తల్ని స్టేషన్ కి తరలించారు. ఈ సమావేశాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప, నక్కా ఆనంద బాబు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బోండా ఉమామహేశ్వరరావు, ఎన్ ఎండీ ఫరూక్, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు పాల్గొన్నారు.

## లోకేష్‌కు జడా శ్రావణ్ సంఘీభావం

**ప్రజల హక్కుల కోసం కలిసి పోరాడుతామని వెల్లడి**



రాజమహేంద్రవరం : రాష్ట్రంలో దళితులు, ప్రజాస్వామ్య వాదులు చంద్రబాబుతోనే ఉన్నారని జైభీమ్ భారత్ పార్టీ అధ్యక్షుడు జడా శ్రావణ్ కుమార్ అన్నారు. నారా లోకేష్ ను మంగళవారం ఆయన రాజమహేంద్రవరంలో కలిసి సంఘీభావం తెలిపారు. తండ్రిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడాన్ని ఒక బిడ్డగా తట్టుకుని నిలబడటం కష్టమని, కానీ లోకేష్ గుండె ధైర్యంతో ఉన్నారని అన్నారు. కుట్ర రాజకీయాలతో అక్రమ అరెస్టుకు చంద్రబాబు బలయ్యారు. చంద్రబాబు అరెస్ట్ తో సంబరాలు చేసుకునే మంత్రులు కూడా ఎన్నో ఫైల్స్ పై సంతకాలు చేశారు. వారు దోచుకున్న ప్రతి రూపాయినీ కక్కిస్తాం. వైసీపీ చేసిన ప్రతి దుర్మార్గానికి సమాధానం చెప్తాం. రాష్ట్రానికి సైంధవుడిలా జగన్ తయారయ్యారు. రాజకీయాలు ఎన్నున్నా ప్రజల హక్కుల కోసం మేమంతా కలిసి పోరాడుతామన్నారు.

## ఏపీలో 27 లక్షల దొంగ ఓట్లు...

**టీడీపీ ఆరోపణలు నిజమే: స్పష్టం చేసిన ఎన్నికల సంఘం**

అమరావతి (చైతన్యరథం): ఏపీలో దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, ఒకే ఇంటి నెంబరుపై పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదయ్యాయని ఆరోపిస్తూ వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు జూన్‌లో ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. అర్హులైన వారి ఓట్లను కూడా తొలగిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ఎన్నికల సంఘం రఘురామ ఆరోపణలకు బదులిస్తూ ఆయనకు లేఖ రాసింది. దొంగ ఓట్ల ఏరివేతకు చర్యలు చేపట్టినట్టు ఈసీ వెల్లడించింది. ఏపీలో 27,13,443 దొంగ ఓట్లు ఉన్నట్టు గుర్తించామని వెల్లడించింది. జీరో ఇంటి నెంబరుతో 2,51,767 ఓట్లు ఉన్నట్టు వివరించింది. ఒకే డోర్ నెంబరుతో పది అంతకు మించి ఓట్లు కలిగి ఉన్న ఇళ్లు 1,57,939 అని ఈసీ పేర్కొంది. ఒకే డోర్ నెంబరు కలిగిన ఓట్లు 24,61,676 ఉన్నట్టు గుర్తించామని వెల్లడించింది. ఏపీలో 27 లక్షల 13వేల పైచిలుకు ఓట్లకు సంబంధించిన తనిఖీ జరుగుతున్నట్టు సీఈఓ ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఒకే డోర్ నెంబర్, జీరో డోర్ నెంబర్ సహా ఒకే ఇంటి నెంబరుపై 10 మంది ఓటర్లు కలిగిన కేసుల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని స్పష్టం చేశారు. బీఎల్‌ఓలు వెరిఫికేషన్ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నట్టు తెలిపారు. మరోవైపు నకిలీ, జీరో డోర్ నెంబర్ కు సంబంధించిన ఓటర్ జాబితాల తనిఖీ ప్రక్రియలో ఇప్పటి వరకూ 61,374 ఓట్లు సరిచేశామని పేర్కొన్నారు. మిగతా 1,90,393 ఓట్లను తనిఖీ చేయాల్సి ఉందని వెల్లడించారు. సింగిల్ డోర్ నెంబరుపై 10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న లక్షా 57 వేల గృహాలకు గానూ 21, 347 గృహాల తనిఖీ పూర్తి అయ్యిందని సీఈఓ స్పష్టం చేశారు. దొంగ ఓట్ల ఏరివేతకు చర్యలు చేపట్టామని లేఖలో వివరించారు.




## కుక్క కాటుకు చెప్పు దెబ్బ

### దోచుకో.. దాచుకో

- పద్దెనిమిదేళ్ల క్రితం సైకో అస్తి రెండు కోట్ల లోపే నేడు రెండు లక్షల కోట్లకు నడమంత్రంగా ఎలా పడగలెత్తాడు?
- ఇంత నడమంత్రపు సిరి ఏ పార్టీ నేతకు సాధ్యం కాలేదు ఏ వ్యాపారికి సాధ్యం కాలేదు జలగన్నకు ఎలా సాధ్యమైంది?
- అక్రమంగా కొట్టేస్తేనే కదా? రెండు లక్షల కోట్లు దోపిడి వీలైంది సక్రమ దారిలో ఎవరికీ సాధ్యం కాదు
- దోచింది దాచుకోవడానికే ఊరూర ప్యాలెస్‌లు నిర్మిస్తున్నాడు అరవై గదులతో బెంగళూరు ప్యాలెస్ అదిరిపోయే లోటస్ పాండ్ ప్యాలెస్ మయసభ లాంటి ఇడుపులపాయ ఎస్టేట్ పాపాలపుట్ట పులివెందుల ప్యాలెస్ పేదల ఇళ్లను కూల్చిన తాడేపల్లి ప్యాలెస్ సూట్ కేస్ కంపెనీల నిలయం చెన్నై ప్యాలెస్ రుషి కొండను గుండుకొట్టి విశాఖ ప్యాలెస్
- రాజభవనాల్ని తలదన్నే ఇంద్రభవనాల్ని చిన్నబుచ్చే ఎన్నెన్నో ప్యాలెస్‌లు నీకెందుకు? దోచింది దాచుకోవడానికనేది నిజం
- లెక్కల్లో చూపేవి 16 కంపెనీలు గుట్టుగా దాచేవి యాభై సూట్ కేసు కంపెనీలు బినామీ పేర్లతో వేలాది ఎకరాలు తన దోపిడీ నుండి ప్రజా దృష్టి మళ్లించేందుకు దొంగే... దొంగ దొంగ అని అరచినట్లు తన దోపిడీని ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జలగన్న నైజం.






# నేనే ముందుంటా.. పోరాడదాం: బాలకృష్ణ




అమరావతి : టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో కొందరు ప్రాణాలు కొల్పోయారని... ఆ కుటుంబాలను పరామర్శిస్తానని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడనక్కర్లేదన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళ వారం బాలకృష్ణ మీడియాతో మాట్లాడుతూ.. నేను వస్తున్నా.. నేనే ముందుంటా. స్వాతంత్ర్య సమరం మనం చూడలేదు. కానీ ఇప్పుడు ఆ స్ఫూర్తితో పోరా డాల్సి ఉంటుంది. జనం ఆలోచించాలి. ఇలాగే భయప డుతూ కూర్చొంటే ఏపీ సర్వ నాశనం అవుతుంది. సైనికుల్లా ప్రతి ఒక్కరూ తిరగబడాల్సిన సమయం ఆసన్నమైంది. ఆలోచించడం కాదు.. రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని పిలుపు ఇచ్చారు.

దుర్మార్గుల దుష్ట రాజకీయాలు పెచ్చుమీరినప్పుడు, నీతిపరులు కష్టాల పాలైనప్పుడు ప్రజలు ఆగ్రహించకపోతే, భవిష్యత్ పరిణామాలు చాలా దారుణంగా ఉంటాయి. చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిన ఈ దుష్టప్రభుత్వం, మరిన్ని అరెస్టులకు సిద్ధమవుతోంది. ఏం జరిగినా..ఎన్ని కేసులు పెట్టినా ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ప్రజాక్షేత్రంలోకి దిగడానికి సిద్ధమయ్యా. ప్రజల కోసం నేను.. రాష్ట్రం కోసం ప్రజలు పోరాడటానికి సిద్ధం కావాల్సిన తరుణం ఆసన్నమైంది. చంద్రబాబు నాయుడు ప్రజా నాయకుడు. ఆయనకు ప్రజలు, రాష్ట్రం తప్ప మరో ధ్యాస ఉండదు. కేవలం కక్ష సాధింపుతోనే చంద్రబాబుని అరెస్ట్ చేశారు. అసలు అవినీతే జరగని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమలుకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని అసత్యప్రచారం చేసి అభూత కల్పనలు సృష్టించారు. వచ్చే ఎన్నికల్లో తనకు పరాజయం తప్పదన్న భయంతోనే జగన్ ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడు. తాను 16 నెలలు జైల్లో ఉన్నాడు కాబట్టి, చంద్రబాబుని 16 రోజులైనా జైల్లో పెట్టాలన్న దురుద్దేశంతోనే తప్పుడు ఆధారాలతో ఫేక్ స్కామ్ సృష్టించారు. యువత భవితకోసం చేపట్టిన గొప్పప్రాజెక్ట్‌ను ఈ ప్రభుత్వం తన కుట్రరాజకీయాలతో నీరుగార్చే ప్రయత్నం చేయడం దురదృష్టకరమని బాలకృష్ణ అన్నారు.

## నిధులు విడుదల చేసిన అధికారుల్ని ఎందుకు విచారించలేదు?

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కార్యకలాపాలు 2013లో గుజరాత్‌లో ప్రారంభమయ్యాయి. అక్కడ ఎలా అమలైందో పరిశీలించాకే విభజనానంతర ఏపీలో 2015 లో దాని అమలుకు టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అయినా, మరే విషయమైనా ముఖ్యమంత్రి కేవలం పాలసీ మేకర్ మాత్రమే. కార్యాచరణ మొత్తం నిర్వహించేది అధికారులే. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ను టీడీపీ ప్రభుత్వంలో తెరపైకి తెచ్చింది ఇప్పుడున్న ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉన్న అజయ్ కల్లం రెడ్డి అయితే, ప్రాజెక్ట్ ఒప్పందంపై సంతకాలు పెట్టి, నిధులు విడుదల చేసింది ప్రేమచంద్రారెడ్డి. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో నిజంగా అవినీతి జరిగితే ఆనాడు ప్రాజెక్ట్ అమల్లో కీలకపాత్ర పోషించిన ఈ ఇద్దరు అధికారుల్ని ఇంతవరకు జగన్ ప్రభుత్వం, సీఐడీ ఎందుకు విచారించలేదు? దీన్నిబట్టే అర్థమవుతోంది ఈ ప్రభుత్వం పెట్టింది తప్పుడు కేసు అని. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమల్లో భాగంగా డిజైన్ టెక్, సీమెన్స్ సంస్థలు యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడానికి ముందు కొస్తే, నాటి టీడీపీ ప్రభుత్వం నాలుగుదశల్లో రూ.330కోట్లు విడుదల చేసింది. జీఎస్టీ ఇతర చెల్లింపులు కలిపి మరో రూ.40 కోట్లు.. మొత్తం రూ.370 కోట్లు ప్రాజెక్ట్ అమలు కోసం ఖర్చుపెట్టారు. ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలో పేరెన్నికగన్న విద్యాసంస్థల్లో 40 శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో అత్యా ధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన పరికరాలు ఏర్పాటు చేశారు. వాటిని సమర్థవంతంగా వినియో గించుకొని 2,13,000 మంది యువతకు శిక్షణ అంది ంచారు. వారిలో 70వేల మందికి ఉపాధి, ఉద్యోగా వకాశాలు కల్పించారు. ఇదంతా చాలా సక్రమంగా, ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా జరిగింది. ఈ ప్రాజెక్ట్ అమల్లో భాగస్వామి అయిన డిజైన్ టెక్ సంస్థ బ్రహ్మాండంగా పనిచేసిందని వైసీపీ ప్రభుత్వం కితాబు కూడా ఇచ్చింది. నిజంగా తప్పు జరిగితే బాగుందని ఎలా చెప్పారని బాలకృష్ణ ప్రశ్నించారు.

## చంద్రబాబు అరెస్ట్ కుట్ర ప్రకారం జరిగిన కక్షపూరిత వ్యవహారమే

అంతా సజావుగా, సక్రమంగా జరిగిన దానిలో ఏదో జరిగినట్టు ప్రజల్ని నమ్మించడానికే, వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ప్రాజెక్ట్ లో భాగస్వాములైన సంస్థల్ని, వ్యక్తుల్ని విచారణ పేరుతో వేధించింది. భయపెట్టి బలవంతంగా వారితో తప్పుడు ప్రకటనలు చేయించింది. చివరకు ఆయా సంస్థల బ్యాంకుఖాతాలు కూడా సీజ్ చేసింది. దానిపై సంస్థ యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో హైకోర్టు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుపట్టడమే కాక, బ్యాంక్ ఖాతాలు విడిపించింది. నిజంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అమల్లో చంద్రబాబు తప్పుచేస్తే మొదట్లోనే ఛార్జ్ షీట్‌లో ఆయన పేరు ఎందుకు లేదు? ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని ఇష్టమొచ్చినట్టు కేసులు పెట్టి, ఎంతమందిని విచారించారో అందరికీ గతంలోనే హైకోర్టు బెయిల్ కూడా ఇచ్చింది. జగన్ ప్రభుత్వం కక్షతో పెట్టిన కేసు మొత్తం పూర్తిగా ముగిసిపోయింది. అంతా అయిపోయిన దాన్ని తిరగదోడి, ఎక్కడో రాయలసీమలో ప్రజల్లో ఉన్న చంద్రబాబు వద్దకు వెళ్లి, అర్థరాత్రి హడావుడి చేసి, ఆయన్ని అన్యాయంగా అరెస్ట్ చేయడం ఏమిటి? అంత హడావుడి చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇదంతా ప్రభుత్వ కుట్రలో, పథకం ప్రకారం జరిగిన కక్షపూరిత వ్యవహారమేనని స్పష్టంగా అర్థమవుతోందని బాలకృష్ణ అన్నారు.

## కుట్రరాజకీయాలు.. కక్షలు.. దోపిడీ తప్ప నాలుగేళ్లలో ఏం చేశారు?

ఈ ముఖ్యమంత్రికి ప్రతిపక్షాలు.. ప్రజలంటే మొదటినుంచీ పడదు. ఎవరినీ ఇష్టపడడు. ముదనష్టపు మూతి వేసుకొని, ప్రజలకు ఎంగిలి మెతుకులు వేస్తూ, వారినుంచి ఎంత దోచుకుంటున్నాడో చూస్తున్నాం. అభివృద్ధి చేయడం తెలియదు.. ప్రజలకు ఏం చేయాలో, ఎలా చేయాలో అర్థం కాదు. కేవలం కుట్రలు, కక్షలు..దోపిడీ తప్ప నాలుగేళ్లలో చేసిందేమీ లేదు. ఏ నియోజకవర్గంలో అయినా చంద్రబాబు, టీడీపీ చేసిన అభివృద్ధి తప్ప ఎక్కడైనా ఏమైనా చేశారా వీళ్లు? అఖరికి రోడ్లు కూడా వేయలేదు. కనీసం ప్రజలకు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక అవసరాలు కూడా అందించలేదు. మూడు రాజధానులు అన్నారు.. నవరత్నాల పేరుచెప్పి, ఏదో చేస్తున్నట్టు వారిని మాయమాటలతో నమ్మించి రాష్ట్రాన్ని 10 లక్షలకోట్ల అప్పుల్లో ముంచారు. ఈ ప్రభుత్వం చేసిన అప్పులన్నీ కట్టాల్సింది ప్రజలే. ఎన్ని సంవత్సరాలైన ఈ ప్రభుత్వ రుణభారం ప్రజలే మోయాలని బాలకృష్ణ వివరించారు.

## చంద్రబాబు అగ్నిశిఖలా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వస్తారు

తెలుగుదేశం ఎన్టీఆర్ గుండెధైర్యం నుంచి, తెలుగువారి ఆత్మాభిమానం కోసం పుట్టిన పార్టీ, ఇలాంటి వాటికి పార్టీ కార్యకర్తలు వెరవరు. చంద్రబాబు నాయుడు పులుకడిగిన ముత్యంలా బయటకు వస్తారు. అగ్నిశిఖలా రెట్టింపు తేజంతో త్వరలోనే ప్రజల్లోకి వస్తారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు రాణిస్తున్నారు అంటే, దానికి కారణం చంద్రబాబు ముందుచూపే. ఆయన ఆలోచనలతో యువత భవితను, ఉమ్మడి రాష్ట్రాన్ని బంగారు మయం చేశారు. ఎన్టీ రామారావు గారి వల్ల తెలుగువారి ఉనికి ప్రపంచానికి తెలిస్తే, చంద్రబాబునాయుడి పనితీరు, ఆలోచనతో ఖండఖండాల్లో నేడు తెలుగువారు గర్వంతా తలెత్తుకొని జీవించే స్థితికి వచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి అనేక నిదర్శనాలు ఉన్నాయి. హైదరబాద్ నగర రూపురేఖలు మార్చి, దాన్ని గ్లోబల్ నగరం గా మార్చింది అయనేనని బాలకృష్ణ అన్నారు.

## ముఖ్యమంత్రి లక్షలకోట్ల భక్షకుడు..

ఏపీ ప్రజలు ప్రస్తుతం జరుగుతున్న కుట్రలపై స్పందించాలి. భయానికి, బాధలకు వెరవకుండా హక్కులకోసం రాష్ట్రం కోసం పోరాడాల్సిన సమయం వచ్చింది. చేతులు ముడుచుకొని కూర్చుంటే జరిగే నష్టంతో మనరాష్ట్రం ఎక్కడా కనిపించదు. ముఖ్యమంత్రి లక్షలకోట్ల భక్షకుడు...అవినీతి అర్భకుడు...పక్షపాతక రూపకుడు... ముఖ్యకంత్రీ మహామూర్ఖుడు.. ముచ్చి ముదనష్టకుడు.. జగమెరిగిన జగన్నాటకుడు..దేశానికి పట్టిన దరిద్ర జాతకుడు.. రాష్ట్రానికి రావణ పాలకుడు.. జనధన, మాన, ప్రాణ చోరకుడు. జగన్ రెడ్డికి ఉన్న లక్షణాలు ఇలా వర్ణిస్తే చాలానే ఉన్నాయి. గార్ధబానికి కస్తూరి తిలకం దిద్దినట్టు...బంగారం లాంటి రాష్ట్రాన్ని సీఎం జగన్‌కు అప్పగించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే. రాజధాని లేదు.. పోలవరం లేదు..ఉద్యోగాలు లేవు... సాగునీటి ప్రాజెక్టులు లేవు... విద్యుత్ లేదు.. ఎటుచూసినా అప్పులు.. జనానికి తిప్పలు... ఇదీ చివరకు మిగిలింది. ప్రజలు నాలుగేళ్లలో అనుభవించింది చాలు. మున్ముందు పీల్చేగాలిపై కూడా జగన్ పన్నులు వేస్తాడు. ఎన్నికలు వచ్చేవరకు ఎదురు చూడటం కాదు... ప్రజలు రోడ్డెక్కాల్సిన సమయం వచ్చింది. చంద్రబాబు అక్రమ అరెస్ట్ కు పాల్పడిన ఈ ప్రభుత్వాన్ని తరిమి తరిమి కొట్టాలి. చంద్రబాబే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పాల్పడుతున్న చర్యలకు చింతించి, బాధపడి హఠాన్మరణం పాలైన ప్రతివ్యక్తి కుటుంబాన్ని త్వరలో పరామర్శిస్తాను. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై ప్రజాసంఘాలు, మేధావులు, దేశ విదేశాల్లోని తెలుగు వారు స్పందించాలి. ప్రజల కోసం నేను వస్తున్నాను...ఇకనుంచి తెలుగువాడి సత్తా, పౌరుషం ఏంటో ఈ దుర్మార్గులకు చూపిద్దామని బాలకృష్ణ పిలుపునిచ్చారు.

విలేకరుల సమావేశంలో టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యుడు, మండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ ఎమ్మెల్సీ లు పరుచూరి అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, నందిగామ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తంగిరాల సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రజలపై పోలీసుల ఉక్కుపాదం

### జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు టీడీపీ నేత వర్ల రామయ్య ఫిర్యాదు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో పోలీసులు ప్రజలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు, రాష్ట్ర డీజీపీకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు. "ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై పోలీసులు జులం ప్రదర్శిస్తున్నారు. కొంతమంది పోలీసులు అధికార పార్టీతో చేతులు కలిపి నిరసన గళాలను అణచివేస్తున్నారు. సెప్టెంబర్ 9న ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపిన ప్రజలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. పల్నాడులో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజలపై ఎస్పీ రవిశంకర్ రెడ్డి విచక్షణారహితంగా పోలీసులతో దాడి చేయించాడు. ఘటనపై విచారణ చేసి రవిశంకర్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి." అని రామయ్య తన లేఖలో ప్రధానంగా పేర్కొన్నారు.

# సీబీఎన్ అరెస్ట్‌ను ఖండిస్తున్నా: నిర్మాత నట్టికుమార్

### చిత్ర పరిశ్రమలో నందమూరి అభిమానులు ఏమైపోయారని ఆవేదన

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ పట్ల నిర్మాత నట్టికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అంటే సినీ పరిశ్రమ - సినీ పరిశ్రమ అంటే చంద్రబాబు. పరిశ్రమకు ఎంతో సేవ చేసిన ఆయన్ను అరెస్ట్ చేస్తే సినీ పరిశ్రమ స్పందించకపోవడం బాధాకరం అని అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి నుంచి నేను కాంగ్రెస్ వాదిని. తెలుగుదేశం పార్టీని ఏ రోజు సపోర్ట్ చేయలేదు. అయినప్పటికీ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతిపక్షంలో కానీ అధికార పక్షంలో కానీ చంద్రబాబు నాయుడు లాంటి అనుభవజ్ఞుడు ఉంటే మంచిదని భావిస్తుంటాను. చంద్రబాబు ఏ రోజు కక్షసాధింపు పనులు చేయలేదు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన అలాంటి వ్యక్తి జైలులో ఉండకూడదు. జనాల్లో ఉండాలి. ఆయనపై పెట్టిన కేసులలో నిజాలు ఉన్నాయా? లేవా? అన్న అంశాలను కోర్టులు చూసుకుంటాయి. అయితే చంద్రబాబు అరెస్టుపై తెలుగు సినీ పరిశ్రమ స్పందించకపోవడం నాకు చాలా బాధ కలిగించింది. ఓ వ్యక్తి కష్టాల్లో ఉన్నప్పుడుగా అండగా ఉండటం మానవత్వం. చంద్రబాబుకు మద్దతుగా నిలబడితే వైఎస్ జగన్ ఉరితీస్తాడా? చంద్రబాబు చేసిన సేవలను గౌరవించి ఆయనకు అండగా నిలబడాలి. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో నందమూరి అభిమానులు ఏమైపోయారు. ఎందుకు స్పందించడం లేదు అని నట్టి కుమార్ ప్రశ్నించారు.

# ఏపీలో అరాచకపాలన: కొల్లు

## మచ్చ లేని చంద్రబాబుపై అక్రమ కేసులు, అరెస్టులని విమర్శ

అమరావతి చైతన్యరథం: ఏపీలో అరాచకపాలన నడుస్తోంది.. జగన్ రెడ్డి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 40 ఏళ్లకు పైగా రాజకీయ జీవితంలో మచ్చలేని చంద్రబాబుపై అక్రమంగా కేసు బనాయించి జైలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన తర్వాత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలనే ఉద్దేశంతో 2014లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గుజరాత్ సహా 8 రాష్ట్రాల్లో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. వాటిని అధ్యయనం చేసిన తరువాతే ఆ నిర్ణయం తీసుకున్నారు. సీమెన్స్ సంస్థతో కలిసి 90 శాతం ఆ సంస్థ ...10 శాతం ఏపీ ప్రభుత్వం పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. 4 ఏళ్లలో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ కింద 6 మేజర్ సెంటర్లు, 36 స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేశారు. వాటిని నేను స్వయంగా సందర్శించాను. ప్రజలకు అద్భుతమైన టెక్నాలజీ అందించాలని భావించిన చంద్రబాబు ఆ సెంటర్లలో అత్యాధునిక శిక్షణ అందించారు. 2 లక్షల 30 వేల మందికి ఆ సెంటర్లలో శిక్షణిచ్చారు. 73 వేలమందికి ఉద్యోగాలొచ్చాయి. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి లేదు. మా ప్రభుత్వం ప్రాజెక్ట్ అమలు కోసం చెల్లించిన రూ.371 కోట్లలో రూపాయి కూడా దుర్వినియోగం కాలేదు. ప్రతి రూపాయిని టీడీపీ ప్రభుత్వం సక్రమంగా యువత భవితకోసం సద్వినియోగం చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలు బాధ్యత అధికారులదేనని రవీంద్ర తెలిపారు.

నాలుగున్నరేళ్లలో చంద్రబాబుని అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు. టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి జరిగిందని అబద్ధాలు చెప్పారు. నేడు అభూత కల్పనలు సృష్టించారు. 2021లో నమోదైన ఎఫ్ ఐఆర్‌లో పేరు లేని వ్యక్తిని అరెస్ట్ చేశారంటే మిమ్మల్ని ఏమనాలి? స్కిల్ డెవలప్‌మెంట్ విధి విధానాలపై కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో పాస్ చేయించుకుంటే మీరు వేధిస్తారా? తన అవినీతి బురదను ప్రత్యర్థులపైనా చల్లాలని జగన్ రెడ్డి చూస్తున్నాడు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. మూడు రాజధానుల పేరుతో మోసం చేశాడు. పోలవరం అటకెక్కించాడు. సారా రాష్ట్రం చేశాడు. ఇసుక దోపిడీ చేశాడు. బాబాయ్ వివేకాను కిరాతకంగా హతమార్చాడు. ఇవన్నీ బయటకు వస్తాయని, ప్రజలు ఆలోచిస్తారనే ఉద్దేశంతో కుట్ర చేశాడు. విచారణ పేరుతో చంద్రబాబుని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. విచారణ వీడియోలు సాక్షి చానెల్‌కి ఎలా వచ్చాయి? సీఐడీ ఆఫీసా లేక వైసీపీ కార్యాలయమా? గంటలకు గంటలు చంద్రబాబును తిప్పారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో జగన్ దిట్ట. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు బయటపడకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. చంద్రబాబు అరెస్ట్ అక్రమమని పలు పార్టీలు మాట్లాడితే వారిపై దిగజారి విమర్శలు చేస్తున్నారు. ప్రతి ఆంధ్రుడు మేల్కొనాలి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మేం ప్రజల్లోకి వెళతాం. జగన్ రెడ్డి అవినీతిని బట్టబయలు చేస్తామని రవీంద్ర స్పష్టం చేశారు.



## టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణకు భయపడే చంద్రబాబు అక్రమ అరెస్ట్

### ఆయనకు ప్రతి ఒక్కరు మద్దతుగా ఉండాలి

### : నన్నపనేని రాజకుమారి



అమరావతి చైతన్యరథం: రాష్ట్రమే కాదు.. దేశం, ప్రపంచంలో అందరూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ గురించి ఆందోళన చెందుతున్నారు.. ఆయనకు న్యాయం జరగాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు.. ఎంతో మందికి బీపీలు పెరిగి ప్రాణాలు కూడా పోగొట్టుకుంటున్నారని మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. ఇలాంటి పరిస్థితి చంద్రబాబుకు వస్తుందని ఎప్పుడూ ఊహించలేదు.. న్యాయవ్యవస్థలో న్యాయం లభిస్తుందని అనుకున్నామన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ టీడీపీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి భయంతో అక్రమ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. ఒక దోషి శిక్ష నుంచి తప్పించుకోవచ్చు కానీ, ఒక నిర్దోషికి శిక్ష పడకూడదనేది విన్నాం.. ఒక నిర్దోషిని రాజమండ్రి జైలుకు పంపడం బాధాకరం..ఇది తట్టుకోలేకపోతున్నామన్నారు. చంద్రబాబు మామూలు మనిషి కాదు.. ఒక వ్యక్తి కాదు.. శక్తి. ఒక లెజెండ్. సంస్కారం ఉన్న వ్యక్తి. నైతిక విలువలు పాటించే వ్యక్తి. రాజకీయ చాణక్యుడు. ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా ప్రజల మధ్య ఉన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారం పీవీ రమేష్ చెప్పినట్లుగా ఇది ఆధారాలు లేని కేసు. గవర్నర్ కూడా షాక్ అయ్యారు. ఎవరి ఒత్తిడితోనో చంద్రబాబును జైలుకు పంపారు. మహిళలకు చంద్రబాబు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. అనేకమంది స్వయం శక్తితో ఎదిగేలా చేశారు. హైదరాబాద్ లో హైటెక్ సిటీ నిర్మించి యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అరెస్ట్ సమయంలో 73ఏళ్ల చంద్రబాబు పట్ల అమానుషంగా ప్రవర్తించారు. రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి లేదు. రోడ్లు దారుణంగా తయారయ్యాయి. అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు. ప్రజలను తప్పుదారి పట్టించడానికి ఇదంతా చేస్తున్నారు. ప్రజావేదిక కూల్చివేత ద్వారా విధ్వంస పాలన ప్రారంభమైంది. తప్పుడు కేసుల ద్వారా అనేకమందిని హింసిస్తున్నారు. యువగళం విజయవంతం కావడంతో తట్టుకోలేకపోతున్నారు. అడుగడుగునా అడ్డుకుంటున్నారు. రాజధానిని నాశనం చేశారు. విశాఖ రాజధాని పేరుతో అక్కడి భూములను కొల్లగొడుతున్నారు. చంద్రబాబు పర్యటనలకు అడుగడుగునా ఆటంకాలు కలిగిస్తున్నారు. ఎన్టీఆర్ వారసులు ఎప్పుడూ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. భువనేశ్వరి గొప్ప వ్యక్తి. ఆమె గురించి కూడా ఎన్నో మాట్లాడారు. ఆమె ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నా. మీకు అండగా ఉంటాం. చంద్రబాబుకి అందరూ మద్దతు ఇవ్వాలి. రెండు, మూడు రోజుల్లో చంద్రబాబు నవ్వుతూ మన మధ్యకు వస్తారని రాజకుమారి ఆశాభావం వ్యక్తం చేశారు.

## చంద్రబాబు తప్పు చేశారనడం జగన్ కట్టుకథే: ఏలూరి

### ఓట్లు తొలగిస్తున్నారు.. దానిపై దృష్టి పెట్టాలని పిలుపు

అమరావతి చైతన్యరథం: జగన్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులపై కక్షసాధించడానికి ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాల్సిన విచారణ సంస్థల్ని జేబు సంస్థలుగా మార్చి, తప్పుడు కేసులతో తెలుగుజాతి కోసం పనిచేస్తున్న దేశం గర్వించే నాయకుడిని అక్రమంగా జైలుపాలు చేశాడని టీడీపీ శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భావితరాల కోసం, రాష్ట్రప్రజల సుఖసంతోషాల కోసం పనిచేసే నాయకుడికి ఈ పరిస్థితి కల్పించినందుకు జగన్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకుంటాడన్నారు. క్రమశిక్షణ, నిజాయితీతో వ్యవహరించే పెద్దాయన్ని మానసికంగా హింసించడం, అక్రమంగా అరెస్ట్ చేయడం తెలుగు జాతికే అవమానకరం..బాధాకరం. తానే కాదు చంద్రబాబు కూడా తప్పుచేశారు... జైలుకెళ్లారని ప్రజల్ని నమ్మించడానికే జగన్ రెడ్డి ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుంచీ చంద్రబాబుని ఏదోరకంగా తప్పుడు కేసుల్లో ఇరికించాలని అనేక ప్రయత్నాలు చేశారు. చిన్న తప్పు కూడా చేయని, ఎలాంటి అవినీతి మరక లేని చంద్రబాబుని ఏదో రకంగా జైలుకు పంపాలని నాలుగేళ్లుగా కలలుగన్న జగన్ రెడ్డి, చివరకు కుట్రపూరితంగా తాను అనుకున్నది చేశాడు. నిండా అవినీతిలో మునిగి 38 కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి , చంద్రబాబుని కూడా తప్పుచేశాడని ప్రజల్ని నమ్మించడానికే ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి అని ఈ ప్రభుత్వం 20నెలల క్రితం కేసుపెడితే, దానిలో ముద్దాయిలుగా పేర్కొన్నవారందరికీ ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అలాంటి కేసును మరలా తిరగదోడి, అప్పుడు లేని చంద్రబాబు పేరుని ఇప్పుడు చేర్చి కుట్రపన్ని అన్యాయంగా ఆయనపై కక్ష తీర్చుకున్నారు.

విభజనానంతర రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో చంద్రబాబునాయుడి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తీసుకొచ్చింది. దానిలో 2,13,000 మంది యువత శిక్షణ పొందితే, వారిలో 70 వేల మందికి ఉపాధి, ఉద్యోగాలు లభించాయి. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఏర్పడిన శిక్షణా కేంద్రాల్లో అన్నిరకాల పరికరాలు, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ఉందని, కేంద్రాలు బాగా పనిచేస్తున్నాయని ఈ ప్రభుత్వం కూడా తొలుత ధృవీకరించుకుంది. ఏమీ లేని దానిలో ఏదో తప్పు జరిగిందని కట్టుకథలు అల్లి చంద్రబాబు పేరు ఇరికించి,



ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగిందని చెబుతున్న వైసీపీ ప్రభుత్వం, సీఐడీ అనాడు సదరు ప్రాజెక్ట్ అమల్లో కీలకంగా వ్యవహరించి, ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న అజయ్ కల్లం, ప్రేమచంద్రారెడ్డిలను ఎందుకు విచారించలేదు? వారికి కేసుతో సంబంధం లేకపోతే చంద్రబాబుకి ఎలా సంబంధముంటుంది? దీన్ని బట్టే ఈ కేసులో ఉన్న కుట్రకోణం అర్థమవుతోందని ఏలూరి అన్నారు.

**చంద్రబాబు జీవితం మొత్తం పోరాటాలే**

చంద్రబాబు జీవితం మొత్తం పోరాటాలు, ఆటుపోట్ల మయమే. ఆదిలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేయడానికి ఎందరో అనేక కుట్రలు పన్నితే వాటన్నింటినీ చంద్రబాబు సమర్థవంతంగా ఎదుర్కొని తెలుగు ప్రజలకోసం మొక్కవోని ధైర్యంతో నిలిచారు. జీవిత మంతా నిస్వార్థంతో కష్టంతో పనిచేసిన వ్యక్తి, ప్రజలకోసం పరితపించి, యువత బాగు కోసం పాటుపడిన చంద్రబాబు విషయంలో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు చలించి ఎంతో మంది బలిదానాలకు పాల్పడుతున్నారు. చంద్రబాబుపై సీఐడీ పెట్టింది ముమ్మాటికీ తప్పుడు కేసే, ఆయన రూపాయి అవినీతి చేశాడని ఎలాంటి ఆధారాలు కోర్టుకు చూపలేకపోయింది జగన్ రెడ్డిపై 11 సీబీఐ, 7 ఈడీ కేసులుంటే, ఇతరత్రా కేసులు 20కిపైగా ఉన్నాయి. లక్ష కోట్ల అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణలతో పాటు, రూ.43వేల కోట్ల అక్రమాస్తులు ఉన్నాయని ఈడీ నిర్ధారించింది. 5వేల కోట్ల విలువైన ఆస్తుల్ని ఈడీ జప్తుచేసింది. 16నెలలు జైల్లో ఉండి వచ్చాడు. అలాంటి వ్యక్తి చంద్రబాబుని తప్పుడు మనిషిగా చిత్రీకరించడానికి వ్యవస్థ ల్ని దుర్వినియోగం చేసి, తాను అనుకున్నది సాధించాడు. చంద్రబాబుపై నేడు సీఐడీ పెట్టిన కేసులో ఎక్కడా రూపాయి అవినీతి జరిగిందని నిరూపించలేకపోయారు. ఎక్కడా డబ్బులు ఒకరినుంచి మరొకరికి వెళ్లాయనే ఆధారాలు లేవు. అవినీతి సొమ్ము 10రూపాయలు రికవరీ చేసిన సందర్భాలు లేవు. కేవలం తనకు అంటిన అవినీతి మరకల్ని చంద్రబాబుకి రుద్ది, ఏదోరకంగా ఆయన్ని ప్రజల్లో పలుచన చేయడానికే జగన్ బరి తెగించాడు. దేశమంతా జీ20 సదస్సు గురించి మాట్లాడుకుంటే, ఏపీలో మాత్రం చంద్రబాబు విషయంలో జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం వ్యవహరించిన దుర్మార్గపు విధానాలను తప్పుపట్టారని ఏలూరి చెప్పారు.

**పోరాటపటిమ ఉన్న కార్యకర్తలు ఉన్నంతవరకు టీడీపీని ఎవరూ ఏమీ చేయలేరు**

చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ప్రజలంతా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అధినేతకు కలిగించిన బాధ, ఆవేదన కంటే వందరెట్లు మన ప్రత్యర్థికి కల్పించే వరకు విశ్రమించకూడదని, దుర్మార్గపు ప్రభుత్వం పై పోరాడటానికి అన్ని విధాలా సన్నద్ధం కావాలని టీడీపీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిస్తున్నాం. చంద్రబాబుతో మొదలైన అక్రమ అరెస్టుల పర్వం, గ్రామస్థాయి వరకు కొనసాగు తుందనడంలో ఆశ్చర్యం లేదు. ఎవరిని అరెస్ట్ చేసినా, ఎందరిని జైళ్లకు పంపినా, టీడీపీ బలం పోరాటపటిమతో కూడిన నిజాయితీపరులైన కార్యకర్తలే. వారున్నంత కాలం టీడీపీని ఎవరూ ఏమీ చేయలేరు. వికృతక్రీడ మొదలపెట్టిన వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే తగినవిధంగా బుద్ధిచెబుతారు. వైసీపీని, జగన్ రెడ్డిని రాష్ట్రం నుంచి సాగనం పేవరకు ప్రతి టీడీపీ కార్యకర్త గట్టి పట్టుదలతో గుండెధైర్యంతో పనిచేయాలని ఏలూరి పిలుపు ఇచ్చారు.

**అర్హుల ఓట్లు తొలగించే యథేచ్ఛగా తొలగిస్తున్నారు**

అన్యాయంగా తెలుగుదేశం అధినాయకుడిని జైల్లో పెట్టిన ప్రభుత్వం, మరోపక్క యథేచ్ఛగా దొంగఓట్లు సృష్టిస్తూ, టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తోంది. ఫామ్-6, ఫామ్-7 తో పాటు, ఇతర దరఖాస్తుల్ని తప్పుడు చిరునామాలతో గంపగుత్తగా సృష్టిస్తూ, అర్హులైన ఓట్లను తొలగిస్తున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబునాయుడికి జరిగిన అన్యాయానికి బాధపడుతుంటే, గత వారం రోజుల్లో వైసీపీ ప్రభుత్వం ఫామ్-7 దరఖాస్తులు లక్షలసంఖ్యలో సృష్టించి, ఓట్లు తొలగించే తంతుని నిర్విరామంగా కొనసాగిస్తోంది. అధినేత గురించి ఆందోళన చెందకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు క్షేత్రస్థాయి నుంచే వైసీపీ దుర్మార్గాలను కట్టడి చేయాలని ఏలూరి విజ్ఞప్తి చేశారు.

# బైజూస్‌కి అక్కరలేని టెండర్ సీమెన్స్ మాత్రం అవసరమా?

## వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన పట్టాభి

- సీమెన్స్ సాఫ్ట్‌వేర్ అత్యుత్తమమైనది
- పలు ప్రతిష్ఠాత్మక సంస్థలు, దేశంలోని 9 రాష్ట్రాలు ఉచితంగా దక్కించుకుని లబ్ధి పొందుతున్నాయి
- మన రాష్ట్రంలోని సైకో ఆ ప్రాజెక్టును ధ్వంసం చేస్తున్నారు



అమరావతి చైతన్యరథం: ఎటువంటి టెండర్లు పిలవకుండా సీమెన్స్ కంపెనీకి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రూ.371 కోట్ల కాంట్రాక్ట్ అప్పనంగా కట్టబెట్టి నిధులు దారి మళ్లించారని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై వైకాపా నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం దుయ్యబట్టారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో పట్టాభి మాట్లాడుతూ ఏపీ కంటే ముందే 2013లో గుజరాత్ లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సీమెన్స్‌తో ఒప్పందం చేసుకుందన్నారు. నాడు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మానవ వనరులను అభివృద్ధి చేయడానికి జాతీయ స్థాయిలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగానే ఒప్పందం చేసుకుంటున్నట్లు సీమెన్స్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొందన్నారు. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేవలం ఒక గుజరాత్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా జరగాల్సిన కార్యక్రమం అని నరేంద్ర మోదీ సైతం సీమెన్స్ ఒప్పంద సమయంలో చెప్పారు. అక్కడ 5 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సులకు గుజరాత్ ప్రభుత్వం రూ.489 కోట్లు ఖర్చు చేసింది. కానీ, ఏపీలో 42 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లకు, 6 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సులకు ఖర్చు చేసింది కేవలం రూ.371 కోట్లు మాత్రమే. గుజరాత్ కంటే ఏపీ రూ.110 కోట్లు తక్కువ ఖర్చు చేసింది. ఏపీ కంటే గుజరాత్‌లో రూ.110 కోట్లు ఎందుకు ఎక్కువ ఖర్చు చేశారో నేడు ప్రధానిగా ఉన్న నరేంద్రమోదీని అడిగే దమ్ము, ధైర్యం జగన్‌రెడ్డికి ఉన్నాయా? గుజరాత్‌లోనూ టెండర్లు లేకుండా ఎంఓయు ద్వారానే 90:10 నిష్పత్తిలోనే ఒప్పందం చేసుకున్నారు. కర్నాటకలో సైతం టెండర్లు లేకుండా 2017లో సిద్ధరామయ్య ప్రభుత్వం రూ.2 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.1822 కోట్లు సీమెన్స్ సంస్థ భరించేలా, రూ. 220 కోట్లు కర్నాటక ప్రభుత్వం ఖర్చు పెట్టేలా ఒప్పందం చేసుకున్నారు. టెండర్లు లేకుండా ఎందుకు ఒప్పందం చేసుకున్నారని కర్నాటక ప్రభుత్వాన్ని తప్పుపట్టే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా? మంగుళూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సైతం సీమెన్స్ సంస్థ భాగస్వామిగా ఉంది. డిజైన్‌టెక్ బోగస్ కంపెనీ అని మాట్లాడుతున్న వైకాపా నాయకులు కర్నాటకలో సీమెన్స్‌తో డిజైన్‌టెక్ వారే ప్రాజెక్టు పర్యవేక్షణ చేశారన్న సంగతి తెలుసుకోవాలని పట్టాభి హితవు పలికారు.

### ప్రపంచ వ్యాప్తంగా సీమెన్స్ సంస్థ సాఫ్ట్‌వేర్‌ను గ్రాంట్ ఇన్ కైండ్ రూపంలోనే ఇచ్చింది

తెలంగాణలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వరంగల్ క్యాంపస్‌తో సీమెన్స్ సంస్థ రూ.210 కోట్లతో ఒప్పందం చేసుకుంది. 22.06.2016 న వాషింగ్టన్ స్టేట్ యూనివర్శిటీతో సైతం సీమెన్స్ సంస్థ తమ సాఫ్ట్‌వేర్‌ను ఇన్ గ్రాంటు రూపంలో ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుంది. సిన్సినాటి స్టేట్ టెక్నికల్ అండ్ కమ్యూనిటీ కాలేజ్‌కు సైతం 66.8 మిలియన్ డాలర్ల విలువైన సాఫ్ట్‌వేర్‌ను గ్రాంటు రూపంలో సీమెన్స్ సంస్థ అందించింది. సదరన్ వర్జీనియా హయ్యర్ ఎడ్యుకేషన్ సెంటర్‌కు 94 మిలియన్ డాలర్ల విలువ గల సాఫ్ట్‌వేర్‌ను సీమెన్స్ సంస్థ గ్రాంట్ ఇన్ కైండ్ రూపంలోనే ఇచ్చింది. ఇలా ప్రపంచ వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు సీమెన్స్ వారు తమ సాఫ్ట్‌వేర్‌ను గ్రాంట్ ఇన్ కైండ్ రూపంలో ఇస్తే అటువంటి అద్భుతమైన ప్రాజెక్టుపై నేడు వైకాపా నాయకులు దుష్ప్రచారం చేయడం దుర్మార్గం. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది యువత లబ్ధి పొందిన ప్రాజెక్టు రాష్ట్రంలో ఉండకూడదని సైకో జగన్‌రెడ్డి కుట్రపన్నాడు. ఉచితంగా గ్రాంటు రూపంలో ఇచ్చే సహాయానికి కూడా టెండర్ పిలవకుండా ఇచ్చారని చెప్పడం జగన్‌రెడ్డి సైకోయిజానికి నిదర్శనమని పట్టాభి విమర్శించారు.

### బైజూస్‌తో టెండర్ లేకుండా జగన్‌రెడ్డి ఎలా ఒప్పందం చేసుకున్నారు?

వైకాపా ప్రభుత్వం బైజూస్‌తో టెండర్లు పిలవకుండా ఎందుకు ఒప్పందం చేసుకుంది? వందల కోట్లు వెచ్చించి పిల్లలకు టాబ్‌లు కొనుగోలు చేసి బైజూస్ సాఫ్ట్‌వేర్‌ను తీసుకున్నప్పుడు ఎందుకు టెండర్లు పిలవలేదు? స్కూలు పిల్లలకు పాఠ్యాంశాల కంటెంట్‌ను ఉచితంగా బైజూస్ సంస్థ ముందుకు వచ్చి ఇస్తోందని..అందువలన కంటెంట్ అంశంపై తాము టెండర్లు పిలవలేదని మీ ప్రభుత్వం చెప్పలేదా? స్కూలు విద్యార్థులకు ఉపయోగపడే కంటెంట్ అభివృద్ధి చేయడానికి దేశంలో బైజూస్ తప్ప వేరే సంస్థలే లేవా? అయినా ఏరికోరి బైజూస్‌నే ఎందుకు తీసుకొచ్చారు? కార్పొరేట్ స్కూళ్లలో ఒక్కో విద్యార్థికి ఏటా రూ.25 వేలు ఖర్చయ్యే సాఫ్ట్‌వేర్‌ను బైజూస్ సీఈఓ రవీంద్రన్ ఉచితంగా ఇస్తున్నారని జగన్‌రెడ్డి అభినందించలేదా? లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ఉపయోగపడే ప్రాజెక్టు కోసం సీమెన్స్ సంస్థ వారి సాఫ్ట్‌వేర్‌ను ఉచితంగా ఇస్తున్న సందర్భంలో చంద్రబాబునాయుడు ఒప్పందం చేసుకుంటే మాత్రం తప్పా? సీమెన్స్ కంపెనీ సాఫ్ట్‌వేర్ పేటెంట్ కలిగి, ఏ కంపెనీ వద్ద లభించనటువంటి సాఫ్ట్‌వేర్. ఈ విషయంలో టెండర్లు పిలిచినా వేరే కంపెనీలు ఆ సాఫ్ట్‌వేర్ ను అందించలేవు కాబట్టి ఉపయోగం లేదని పట్టాభి వివరించారు.

### సీమెన్స్ గ్రాంటు రూపంలో ఎందుకు ఇస్తుంది?

సీమెన్స్ సాఫ్ట్‌వేర్‌పై పనిచేయడానికి మానవవనరులు పుష్కలంగా దొరికినప్పుడు మాత్రమే వివిధ పరిశ్రమలు సీమెన్స్ నుంచి వారి సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేస్తాయి. సాఫ్ట్‌వేర్‌పై పనిచేసే మానవ వనరులు లేనప్పుడు ఏ పరిశ్రమ కూడా ఆ టెక్నాలజీని కొనుగోలు చేయదు. అందుకోసమే సీమెన్స్ సంస్థ వారి సాఫ్ట్‌వేర్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ కోసం గ్రాంట్ ఇన్ కైండ్ రూపంలో ఇచ్చి, యువతకు శిక్షణ ఇచ్చి వారికి కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ఒకవైపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి వస్తుంది. మరోవైపు ట్రెన్డ్ మ్యాన్ పవర్ ఉండటం వల్ల సీమెన్స్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించేందుకు పరిశ్రమలు ముందుకు వస్తాయి. ఇలా విన్ అండ్ విన్ విధానంలో ఇరువైపుల ప్రయోజనం ఉంది కాబట్టే సీమెన్స్ వారు తమ సాఫ్ట్‌వేర్‌ను గ్రాంట్ ఇన్ కైండ్ రూపంలో ఇచ్చారని పట్టాభి తెలిపారు.

### అధ్యయనం తరువాతే సీమెన్స్‌తో ఒప్పందం

ఎంతో క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాత మాత్రమే రాష్ట్ర యువతకు ప్రయోజనం చేకూరాలని చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఆలోచించి సీమెన్స్ తో ఒప్పందం చేసుకున్నారు. ఈ ప్రాజెక్టు చాలా బ్రహ్మాండంగా పనిచేస్తుందని వైకాపా ప్రభుత్వంలోనే పనిచేస్తున్న అర్జా శ్రీకాంత్ అనే అధికారి డిజైన్‌టెక్‌ను అభినందిస్తూ లేఖ కూడా రాశారు. ఇతర రాష్ట్రాల కంటే ఏపీలో సీమెన్స్ ప్రాజెక్టు తక్కువ బడ్జెట్‌లో అద్భుతంగా పనిచేసిన మాట వాస్తవం. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుతో కోవిడ్ వచ్చే నాటికి 2,11,984 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చారు. ఇదే సాఫ్ట్‌వేర్‌పై విద్యార్థులు ప్రైవేటుగా శిక్షణ పొందాలంటే వారు దాదాపు వెయ్యి కోట్లు ఖర్చు చేయాల్సి వచ్చేది. రాష్ట్ర నిరుద్యోగ యువతకు రూపాయి ఖర్చు లేకుండా ఎంతో అద్భుతంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందిస్తే చంద్రబాబు నాయుడిపై నిందలు వేస్తారా? కమీషన్ల కోసం, లూటీల కోసం పాకులాడే సైకో రెడ్డికి నిరుద్యోగ యువతకు మంచి చేయాలనే ఆలోచనలు రావు. ఇసుకలో, మద్యంలో, గంజాయిలో, నీటిపారుదల ప్రాజెక్టుల్లో ఎంత మింగుదామనే ఆలోచనలు తప్ప ప్రజలకు ఉపయోగపడే ఆలోచనలు జగన్‌రెడ్డికి రావు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సీమెన్స్ ప్రాజెక్టు విలువపై తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యాల్యువేషన్ చేయించిందని పట్టాభి స్పష్టం చేశారు.

### అభినందించాల్సింది పోయి బురద చల్లుతారా..

సీమెన్స్ సాఫ్ట్‌వేర్‌ను నేడు ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉపయోగిస్తున్నాయి. సదరన్ వర్జీనియా హయ్యర్ ఎడ్యుకేషన్ సెంటర్‌కు సీమెన్స్ సంస్థ 94 మిలియన్ డాలర్లు విలువ గల సాఫ్ట్‌వేర్‌ను ఇచ్చారంటే దాదాపు రూ.750 కోట్ల లబ్ధి కేవలం ఆ ఒక్క యూనివర్శిటీకే చేశారు. ఆ విధంగా ప్రపంచ వ్యాప్తంగా చేయూతనిచ్చి విద్యార్థులకు శిక్షణనిచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఇంత మంచి ప్రాజెక్టును అభినందించాల్సింది పోయి చంద్రబాబు నాయుడిపై బురద చల్లుతారా? ప్రపంచంలోనే యువశక్తి పుష్కలంగా ఉన్న దేశం భారతదేశం. ఇదే విషయాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే చెబుతున్నారు. అదే విషయాన్ని చంద్రబాబు నాయుడు విజన్ 2047 లో సైతం పేర్కొన్నారు. ఈ యువశక్తిని ఏ విధంగా ఉపయోగించుకుని దేశాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలో ఆలోచించాలి. వీలైతే వైకాపా ప్రభుత్వం ఇంకొన్ని స్కిల్ సెంటర్లు ప్రారంభించి రాష్ట్ర యువశక్తిని ముందుకు నడిపించాలి. అంతేకానీ, రాజకీయ కక్షల కోసం ఉన్నవాటిని మూసేస్తామంటే సైకో ముఖ్యమంత్రే అని అంటారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును ధ్వంసం చేసి యువత భవిష్యత్తును నాశనం చేశారు. జగన్‌రెడ్డి ఒప్పందం చేసుకున్న బైజూస్ ఒక దివాలా తీసిన కంపెనీ. బైజూస్‌లా సీమెన్స్ దివాలా తీసిన కంపెనీ కాదు. దివాలా తీసిన కంపెనీతో ఇష్టానుసారం ఒప్పందం చేసుకున్న జగన్‌రెడ్డిది తప్పు కాదు...యువత భవిష్యత్తు కోసం ప్రపంచ ప్రతిష్ఠాత్మక కంపెనీతో ఒప్పందం చేసుకోవడం చంద్రబాబునాయుడు చేసిన తప్పా? నిరాధారమైన ఆధారాలతో అరెస్టు చేయడమే కాకుండా మా నాయకుడిపై ఒక ఘోరమైన దుష్ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు మచ్చలేని రాజకీయ నాయకుడు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు. అలాంటి నాయకుడ్ని జైలుకు పంపడం దుర్మార్గం. చంద్రబాబు నాయుడి అరెస్టు అక్రమం అని సీబీఐ మాజీ డైరక్టర్లే చెబుతున్నారు. చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పట్టాభి హెచ్చరించారు.

# ఓటమి భయంతోనే చంద్రబాబుపై కుట్ర





### అక్రమ అరెస్టుపై నెల్లూరులో పార్టీ విస్తృతస్థాయి సమావేశం

### అక్రమ కేసుల్ని ఎదుర్కొనేందుకు న్యాయ సహాయం నిధి ఏర్పాటు

### రూ.25 లక్షలు ప్రకటించిన నారాయణ... రూ.10 లక్షలు విరాళం ప్రకటించిన బీద రవిచంద్ర

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కనీసం 15 ఎంపీ సీట్లు రావడం ఖాయమని నేషనల్ మీడియా సర్వేలు ద్వారా తెలియడంతో సైకో జగన్‌రెడ్డి కుట్ర పన్ని చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారని మాజీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. మంగళవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... "చంద్రబాబు సభలకి విపరీతంగా జనం రావడంతో జగన్‌కి వైసీపీ ఓడిపోవడం ఖాయమని అర్ధమైంది. ఓటమి భయంతోనే చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించారు. చంద్రబాబుకు బెయిల్ త్వరగానే వస్తుంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. అని నారాయణ వెల్లడించారు. అనంతరం టీడీపీ నేతలు మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను ఖండించారు. అధినేత చంద్రబాబు తిరిగి ప్రజాక్షేత్రంలోకి వచ్చే వరకు టీడీపీ శ్రేణులు చేపట్టవలసిన, భవిష్యత్తు కార్యాచరణ, చేపట్టవలసిన ప్రచార కార్యక్రమాలు, స్థానిక నాయకుల అభిప్రాయాల సేకరణ, వారి ఆలోచనపై తీర్మానాలు, అజెండాగా సమావేశం నిర్వహించారు. అనంతరం బాబుతో నేను లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేటి నుండి నియోజకవర్గాల వారీగా, మండలాల, వర్గాల వారీగా రిలే నిరాహారదీక్షలు నిర్వహించాలని తీర్మానించారు. వైసీపీ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తుంది. ఈ కేసులు ఎదుర్కొనేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తమ శక్తికి మించి ఖర్చు చేస్తున్నారు. కొంత మంది కోర్టు ఖర్చులు భరించలేక పోతున్నారు. అటువంటి వారికి కోర్టు ఖర్చుల కోసం జిల్లా తెలుగుదేశం పార్టీ తరుపున న్యాయ సహాయం నిధిని ఏర్పాటు చేయడం జరిగిందని టీడీపీ బీద రవిచంద్రయాదవ్ తెలిపారు. ఈ నిధి కోసం తన వంతుగా రూ.10 లక్షలు విరాళం ఆయన ప్రకటించారు. న్యాయ సహాయ నిధికి మాజీమంత్రి పి.నారాయణ తనవంతుగా రూ.25 లక్షలు విరాళం ప్రకటించారు. ఈ సమావేశంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల టీడీపీ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ శాసనసభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, జాతీయ, రాష్ట్ర, జిల్లా పార్టీ కార్యవర్గం మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఏజీ పొన్నవోలు రాజకీయ విమర్శలు సిగ్గుచేటు: అశోక్‌బాబు

- జగన్ రెడ్డి అవినీతి కేసుల్లో ఐఏఎస్ లను బాధ్యులుగా చేశారు
- నేడు చంద్రబాబు కేసులో ఐఏఎస్‌లను ఎందుకు విస్మరించారో పొన్నవోలు చెప్పాలి
- తలకిందుల తపస్సు చేసినా చంద్రబాబుపై అవినీతి మచ్చ వేయలేరు

అమరావతి చైతన్యరథం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిపై అడిషనల్ అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్‌రెడ్డి రాజకీయ విమర్శలు చేయటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు విమర్శించారు. చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయడమే జగన్మోహన్ రెడ్డి జీవిత ఆశయమా.. సకల శాఖల సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సరే అన్నింటిపైనా మాట్లాడతారు.. కానీ ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కూడా చంద్రబాబుని విమర్శించడం సిగ్గుచేటన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ కళ్లల్లో ఆనందం చూసేందుకే సుధాకర్ రెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేశారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుల్లో ఏమీ జరగలేదని ఈడీ చెప్పింది. స్కిల్ డెవలప్‌మెంట్‌లో 10 శాతం నిధులు రూ.330 కోట్లతో పాటు రూ.40 కోట్లు జీఎస్టీ కట్టాలి. రూ.330 కోట్లల్లో రూ.70 కోట్లు డిజైన్‌టెక్ సీమెన్స్ కు కట్టింది. మిగిలిన నిధులు విద్యా సంస్థల్లో స్కిల్ డెవలప్ మెంట్ కింద ఖర్చు చేశారు. 3 ఏళ్ల పాటు 2,13,000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం వాటా రూ.330 కోట్లల్లో రూ.270 కోట్లు అవినీతి జరిగిందని వైసీపీ నాయకులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అంటే రూ.330 కోట్లల్లో రూ.60 కోట్లే స్కిల్ డెవలప్‌మెంట్ కింద ఖర్చు చేశారా అని అశోక్‌బాబు ప్రశ్నించారు.

గతంలో జగన్మోహన్ రెడ్డి సంపాదించిన అవినీతి సొమ్ము ఎటుపోయింది, ఎటు నుంచి వచ్చిందో సీబీఐ, ఈడీ స్పష్టంగా చెప్పింది. పొన్నవోలు చెబుతున్న రూ.271 కోట్లు ఎటు పోయాయో ఎందుకు చెప్పలేక పోతున్నారు. కేసు 2021లో ఫైల్ చేశారు, అప్పటి వరకు సిట్, సీఐడీ ఏం చేస్తున్నాయి? మొత్తం 36 మందిని దోషులుగా చూపెట్టారు. కాని ఎవరినైనా అరెస్టు చేశారా? అంటే నేరం తీవ్రత లేదనేది స్పష్టంగా అర్థమయ్యింది. చంద్రబాబు పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా ఆయనను తీసుకువచ్చారు. రూ.271కోట్లకు చట్ట ప్రకారం బాధ్యత చంద్రబాబు అని ఎలా చెబుతు న్నారు? కిరణ్ కుమార్ రెడ్డి సమయంలో జగన్మోహన్ రెడ్డి మీద ఏసీబీ కేసు ఫైల్ చేస్తే ఒక్క ఆయననే ఎలా బాధ్యత చేస్తారు? ఐఏఎస్ అధికారులను ఎందుకు బాధ్యులుగా చేయరని వెళ్లింది పొన్నవోలు సుధాకర్ రెడ్డి కాదా? ఆ కేసు డిస్మిస్ చేస్తే హైకోర్టు, తరువాత సుప్రీంకోర్టుకు వెళ్లింది నువ్వు కాదా? కేవలం పొన్నవోలు వలనే జగన్మోహన్ రెడ్డి కేసులో ఆరుగురు ఐఏఎస్ లు సస్పెండ్ అయ్యి వారి జీవితాలను తలకిందలు అయ్యేలా చేశారు. శ్రీ లక్ష్మీ, భట్టాచార్య వంటి వారు అరెస్ట్



అయ్యారు. దానికి కారణం పొన్నవోలు సుధాకర్ రెడ్డి కాదా? ఆ బాధ్యత నేడు ఎందుకు వర్తించదని ప్రశ్నిస్తున్నాం. డిజైన్ టెక్‌కు డబ్బులు చెల్లించిన ప్రేమ్ చంద్రారెడ్డితో పాటు అప్పటి సంస్థ ఎండీని పొన్నవోలు ఎందుకు బాధ్యులుగా చేయలేదు? నాడు చేసిన పనిని నేడు ఎందుకు చేయలేకపోయారు.

రాజ్యాంగబద్ధంగా అడ్వకేట్ జనరల్ మాత్రమే ఉంటుంది. కాని పొన్నవోలు సుధాకర్ రెడ్డి అటూ ఇటూ గాని పోస్టులో ఉంటూ రాజకీయ విమర్శలు చేయడం హేయం. చంద్రబాబుకి అన్ని తానే ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. చట్టంలో ఉన్నవే ఇచ్చారు తప్పా కొత్తగా ఏం ఇచ్చారు? చంద్రబాబుని అరెస్ట్ చేసి నంద్యాల నుంచి హెలికాప్టర్ లో తెచ్చేవాళ్లమని సజ్జల అన్నారు. అయితే ఫ్లైట్ ఎందుకు పెట్టలేదని మేము ప్రశ్నిస్తున్నాం. ఏ జగన్మోహన్ రెడ్డి స్పెషల్ ఫ్లైట్లల్లో వేల కోట్ల ప్రజాధనంతో తిరగడం లేదా? జగన్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు వెంట్రుక కూడా పీకలేరు? జగన్మోహన్ రెడ్డి ఏళ్ల తరబడి బెయిల్ మీద ఉన్నారు. చంద్రబాబుని ఆపడం నీ వల్ల కాదు. ఏపీ నుంచి బయటకు వెళ్లాలంటనే జగన్మోహన్ రెడ్డికి పర్మిషన్ కావాలని అశోక్‌బాబు ఎద్దేవా చేశారు.

పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రజల సొమ్ము తింటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పరిహారం చెల్లించక తప్పదు. ప్రేమ్ చంద్రారెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదు? కనీసం సాక్షిగానైనా ఎందుకు పెట్టలేదు? పీపీ రమేష్ దగ్గర వాంగ్మూలం తీసుకొని మళ్లీ ఆయనకు కౌంటర్ ఎలా ఇచ్చారు? టీడీపీ నాయకులు ధర్నా చేస్తే హత్యాయత్నం కేసులు పెడతారా? రేపు 10 లక్షల మంది రోడ్ల మీదకు వస్తే అందరి మీద అవే కేసులు పెడతారా? జైల్ భరో వంటి కార్యక్రమాలు చేపడతాం. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తాం. అప్పుడేం కేసులు పెడతారు?

చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను వైసీపీ నాయకులు కూడా వ్యతిరేకిస్తున్నారు. అధికారం అనేది జగన్మోహన్ రెడ్డికి శాశ్వతం కాదు. టీడీపీ నాయకులను అరెస్ట్ చేసి మళ్లీ అధికారంలోకి రావాలని కుటిల ప్రయత్నం చేస్తున్నారు. జగన్ రెడ్డి తల కింద తపస్సు చేసినా చంద్రబాబు మీద పెట్టిన ఏ ఒక్క కేసు నిలవలేదు. రాబోయే ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారు. జగన్మోహన్ రెడ్డికి చూసే దమ్ముందా అని అశోక్‌బాబు సవాల్ విసిరారు.

---

## ప్రజల్లో ఉన్నప్పుడే, రౌడీలు..మారణాయుధాలతో చంద్రబాబుపై దాడిచేయించిన వారు

# ఇప్పుడు రక్షిస్తారంటే ఎలా నమ్మాలి: దూండీ రాకేష్

- న్యాయవాదులు వేసిన పిటిషన్ ప్రకారం ప్రభుత్వం టీడీపీ అధినేతకు రక్షణ కల్పించాలి.
- చంద్రబాబుకు తక్షణమే ఎన్ఎస్‌జీ భద్రత కల్పిస్తూ ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని వేడుకుంటున్నాం
- టీడీపీ అధినేతకు రక్షణ లేదు అనడానికి గతంలో వైసీపీ నేతలు, మంత్రులు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం
- గతంలో చంద్రబాబు లక్ష్యంగా వివిధ ప్రాంతాల్లో దాడులు జరిగాయి



అమరావతి చైతన్యరథం: ప్రజా నాయకుడు చంద్రబాబునాయుడిని ఇబ్బంది పెడుతున్న తీరు అప్రజాస్వామికమని టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేశ్ విమర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుకు సంబంధించి గతంలో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో చంద్రబాబు పేరు లేకపోయినా కావాలని కక్షతో అప్పటికప్పుడు రిమాండ్ రిపోర్ట్ లో ఆయన పేరు చేర్చి, నంద్యాల వెళ్లి అర్ధరాత్రి విధ్వంసం సృష్టించి, అక్కడి ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేసి మరీ అరెస్ట్ చేయడం ముమ్మాటికీ ఒక పథకం ప్రకారం చేసిందేనన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాటాడుతూ అరెస్ట్ అనంతరం చంద్రబాబుని హెలికాప్టర్లో తరలిస్తామన్నా ఆయన ఒప్పుకోలేదని, కావాలనే రోడ్డుమార్గంలో వెళ్లారని కొందరు వైసీపీ పేటీఎమ్ కుక్కలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అరెస్ట్ ఎందుకు చేశారు. అది జరిగిన విధానంపై మాట్లాడకుండా తమకు అనుకూలమైన విషయాల్ని వక్రీకరించడం జగన్ రెడ్డి పేటీఎమ్ బ్యాచ్‌కు బాగా అలవాటైంది. 12 మంది ఎన్ఎస్‌జీ సిబ్బందితో ఉన్న చంద్రబాబుని నలుగురుపట్టే హెలికాప్టర్లో ఎలా తీసుకెళతారనే ఇంగితం వైసీపీ పేటీఎమ్ బ్యాచ్ కు లేకపోవడం హాస్యాస్పదం. హెలికాప్టర్లో రావడానికి చంద్రబాబు ఒప్పుకోలేదనేది పచ్చి అబద్ధం. ఆయన భద్రతను పర్య వేక్షిస్తున్న అధికారులు, ఎన్ఎస్‌జీ సిబ్బంది చీఫ్ అందుకు ఒప్పుకోలేదని రాకేశ్ స్పష్టం చేశారు.

2015లో చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ తో కొన్ని లక్షలమంది శిక్షణపొందితే, వేలమంది ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందారు. ఆ ప్రాజెక్ట్ కార్యకలాపాలు సక్రమంగా, సమర్థవంతంగా జరిగాయని, దాని పరిధిలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాల్లో అన్నిరకాల పరికరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని, యువత శిక్షణా కార్యక్రమాలు సజావుగా జరుగుతున్నాయని ఈ ప్రభుత్వంలోని అధికారులే ప్రశంసించారని రాకేశ్ గుర్తు చేశారు.

**టీడీపీ హయాంలో వచ్చిన ర్యాంకులను తన పాలనలోనే వచ్చినట్లు జగన్ రెడ్డి ప్రచారం**

స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పనితీరుపై దేశవ్యాప్తంగా పరిశీలించిన ర్యాంకింగ్ సంస్థ 2016 లో ఏపీకి తొలిర్యాంక్, 2017లో రెండో ర్యాంక్, 2018లో మరలా తొలిర్యాంక్ ఇచ్చింది. 2018లో టీడీపీ ప్రభుత్వంలో వచ్చిన ర్యాంక్, తన ప్రభుత్వంలో వచ్చినట్టు జగన్ రెడ్డి గొప్పలు చెప్పుకొని చప్పట్లు కొట్టించుకున్నాడు. స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో ఏపీ మొదటిస్థానంలో ఉందని తెగ ప్రచారం చేసుకున్నాడు. ఆ ప్రచారం తర్వాత రాష్ట్రంలో ఎక్కడా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఊసే లేకుండా చేశాడు. మొత్తం ప్రాజెక్ట్ ను, దాని లక్ష్యాన్ని సర్వనాశనం చేసేశాడు. టీడీపీ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ వల్ల లబ్ధిపొందిన యువత నేడు చంద్రబాబునాయుడి అరెస్ట్ పై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రాజెక్ట్ లో అవినీతి జరిగితే మేం ఎలా శిక్షణ పొంది, మంచి ఉద్యోగాలు చేసుకుంటున్నామని ప్రశ్నిస్తున్న యువతకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం ఈ ముఖ్యమంత్రికి లేదని రాకేశ్ అన్నారు.

లండన్ వెళ్లే ముందు చంద్రబాబునాయుడిని అడ్డుకోవడానికి ఏం చేస్తారో..ఎలా చేస్తారో చేయండని అధికారుల్ని ఆదేశించి వెళ్లిన జగన్ రెడ్డి, అక్కడినుంచి వచ్చీ రాగానే డీజీపీ, సజ్జల సహా తాడేపల్లి దొంగలముఠాతో సమావేశమయ్యాడు. వారు గొప్ప ఘన కార్యం చేసినట్టు వారిని అభినందించి, తాను కూడా వికృతానందం పొందాడు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు, తుఫాన్లు, అకాల వర్షాలకు సర్వం కోల్పోయి రోడ్లపాలైనప్పుడు, పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ గోదావరి వరదకు కొట్టుకుపోయినప్పుడు, అన్నమయ్య ప్రాజెక్ట్ ఇసుక మాఫియా దోపిడీకి నీళ్లపాలైనప్పుడు ఏనాడూ ముఖ్యమంత్రి ఇంత త్వరగా స్పందించి సమీక్షలు, సమావేశాలు నిర్వహించలేదు. దీన్నిబట్టే జగన్ రెడ్డి ఎంతపక్కాగా, పకడ్బందీగా చంద్రబాబుని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కేసులో ఇరికించాడో తెలిసిపోతోందని రాకేశ్ అన్నారు.

**చంద్రబాబుకి కట్టుదిట్టమైన భద్రత కల్పించామనడం అవాస్తవం**

ప్రజల భవిష్యత్ కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేయాలనే ఆలోచనలు ఈ ముఖ్యమంత్రి, మంత్రులు చేయరు గానీ, చంద్రబాబుని, ప్రజల్ని హింసిస్తూ, వారు బాధపడుతుంటే చూసి శునకానందం పొందడానికి మాత్రం పోటీలు పడుతుంటారు. అలాంటి ఆనందంలో భాగమే మంత్రి రోజా నిన్న చేసిన వ్యాఖ్యలు. గతంలో చంద్రబాబునాయుడు అమరావతి వెళ్లినప్పుడు ఆయన బస్సుపై వైసీపీ మూకలతో రాళ్లు వేయించి, దానిని ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛగా సమర్థించుకున్నారు. ఆ తరువాత నందిగామలో, యర్రగొండపాలెంతో పాటు పలుప్రాంతాల్లో చంద్రబాబే లక్ష్యంగా అనేకసార్లు దాడులు, అల్లర్లకు పాల్పడ్డారు. ఇప్పుడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ 30మంది వరకు రౌడీలను వేసుకొని చంద్రబాబు ఇంటిపైకి దాడికి వెళ్తే పోలీసులు చోద్యం చూశారు. టీడీపీ జాతీయ కార్యాలయంపై వైసీపీ రౌడీలు, కొందరు కిరాయి మూకలు దాడిచేసి, ధ్వంసంచేస్తే, అప్పుడుకూడా పోలీసులు జరిగే దారుణాన్ని చూస్తూ ఆనందించారు తప్ప, ఎవరినీ అదుపులోకి తీసుకోలేదు. పుంగనూరు, అంగళ్లులో అయితే ఏకంగా టీడీపీ అధినేతపై హత్యాయత్నానికే ప్రయత్నించారు. ఇన్ని దారుణాలు జరిగాక కూడా రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో చంద్రబాబుకి కట్టుదిట్టమైన రక్షణ కల్పించామంటున్న మంత్రులు, వైసీపీ నేతల వ్యాఖ్యల్ని నమ్మాలా? ఆయన జనంలో ఉన్నప్పుడే దాడి చేయించిన వారు జైల్లో ఆయనపై ఈగ వాలకుండా చూస్తామంటే ప్రజలు నమ్మాలా? చంద్రబాబుకి భద్రత లేదు అనడానికి గతంలో వైసీపీ నేతలు, మంత్రులు, మాజీ మంత్రులు చేసిన విపరీత వ్యాఖ్యలు కూడా ఒక నిదర్శనమే. ఎన్.ఎస్.జీ భద్రత లేకపోతే చంద్రబాబు అంతుచూస్తామని గుడివాడ బఫూన్, గుట్కా నాని అలియాస్ కొడాలి నాని గతంలో అనలేదా? చంద్రబాబుకి ఎన్.ఎస్.జీ భద్రత అవసరంలేదని, ఆ భద్రత తొలగించాలని కోరుతూ కేంద్రానికి లేఖరాస్తానని, అది తొలగిస్తే ఆయన అంతు చూస్తామని స్పీకర్ తమ్మినేని సీతారాం పిచ్చిపట్టినట్టు మాట్లాడలేదా? అక్రమంగా ఆయన్ని అరెస్ట్ చేసి, చివరకు ఈ ప్రభుత్వం అనుకున్న విధంగానే ఆయనకు ఎన్.ఎస్.జీ భద్రత లేకుండా చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడి భద్రత గాల్లో దీపమేనని చెప్పక తప్పదు. రాష్ట్ర పోలీస్ వ్యవస్థ వైసీపీకి తొత్తుగా పనిచేస్తోంది తప్ప, ఎక్కడ ప్రజల కోసం పనిచేయడం లేదు. ఇలాంటి పోలీస్ వ్యవస్థను నమ్మి చంద్రబాబుని ఆయన మానాన ఆయన్ని వదిలేస్తామంటే టీడీపీ ఊరుకోదు. చంద్రబాబు తరుపు న్యాయవాదులు కోరినట్టు, సీఐడీ విభాగం టీడీపీ అధినేతను అరెస్ట్ చేయడానికి 48గంటల ముందు నుంచి అరెస్ట్ చేసేవరకు వారు జరిపిన ఫోన్ కాల్ వివరాలను తక్షణమే కోర్టు ముందుంచాలి. ప్రతిపక్షనేత విషయంలో హద్దులుమీరి ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి. తక్షణమే చంద్రబాబుకి ఎన్.ఎస్.జీ భద్రతను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరిన టీడీపీ న్యాయవాదుల విజ్ఞప్తిని న్యాయస్థానం ఆమోదించాలి. ఎవరిపై ఎన్నికేసులు పెట్టినా,.. టీడీపీ నేతలు, కార్యకర్తల్ని దిగ్బంధించినా జగన్ రెడ్డి చేయాలనుకున్నది మాత్రం చేయలేడు. అతని ఆటలు ప్రజలు సాగనివ్వరని రాకేశ్ స్పష్టంచేశారు.

# నిప్పుకి చెద పట్టదు.. చంద్రబాబు అవినీతి చేయరు

- వైసీపీ నేతలు, మంత్రుల విమర్శల్ని తిప్పికొట్టిన తెలుగురైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి
- చంద్రబాబుపై ఆరోపణలన్నీ దూదిపింజల్లా తేలిపోయి, అగ్ని పునీతుడిలా ఆయన బయటకు వస్తారని స్పష్టీకరణ

అమరావతి: చంద్రబాబు అరెస్ట్‌పై మంత్రులు, వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు, చెబుతున్న నీతి ప్రవచనాలు వింత గొలుపుతుంటే, వాటికి ముక్తాయింపుగా పెద వాలంటీర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడటం ఇంకా విడ్డూరంగా ఉందని టీడీపీ నేత, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రులు, మాజీ మంత్రులు సీదిరి అప్పలరాజు, బొత్స సత్యనారాయణ, కొట్టు సత్యనారాయణ, రోజా, తానేటి వనిత, అంబటి రాంబాబు, పేర్ని నాని, కొడాలి నాని, లాంటి అవినీతి సామ్రాట్లు నీతిపన్నాలు వల్లిస్తుంటే, సజ్జల వారి వ్యాఖ్యలకు వంత పాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు.

### ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు

గతంలో తిరుమల శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ఆంధ్రా శశికళగా పేరున్న విజయసాయి రెడ్డి దుష్ప్రచారానికి తెరలేపితే, హేయ్‌ల్యాండ్ భూములు లోకేశ్ కాజేశారని వైసీపీ నేతలు రాగం మొదలెట్టారు. వాటితో పాటు, అమరావతిలో భూకుంభకోణమని, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతని, చంద్రబాబు మొత్తంగా రూ.6లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డాడని విషప్రచారం చేశారు. చివరికి ఎన్నికలకు ముందు జరిగిన వివేకానందరెడ్డి హత్యను కూడా జగన్ రెడ్డి, అతని నీతిమాలిన పార్టీ నేతలు వారికి అనుకూలంగా ప్రచారం చేసుకున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ స్థాయిలో దుష్ప్ర చారం చేసిన వాళ్లు, అధికారంలోకి వచ్చాక తేలుకుట్టిన దొంగల్లా చప్పుడు చేయకుండా ఉండిపోయారు. వారి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టడంతో, దొరికింది గొప్ప అవకాశమని ఇసుక సహా, అన్ని ప్రకృతి వనరుల్ని, ప్రభుత్వ ఆస్తులు, ప్రజలసొమ్ముని అప్పనంగా మింగేస్తున్నారు. ఇలాంటి వాళ్లు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ముసుగులో చంద్రబాబు రూ.271 కోట్లు కాజేశారని, ఆ సొమ్మంతా వివిధ రూపాల్లో షెల్ కంపెనీలద్వారా చంద్రబాబుకి చేరిందని, దానిలో లోకేశ్, అచ్చెన్నాయుడి ప్రమేయం ఉందని జుగుప్స కలిగేలా ప్రజలు ఛీత్కరించుకునేలా విషప్ర చారం మొదలెట్టారు. ఇదంతా కూడా జగన్ రెడ్డి దోపిడీ, అవినీతి, దుర్మార్గపు పాలనపై ప్రజల్లో చర్చకు రాకుండా దారి మళ్లించే ఎత్తుగడలో భాగంగానే. వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించకూడదని చేస్తున్నదేననే విషయం అందరికీ బాగా అర్థమయిందని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

### పోలీస్, ఇతర అధికార, విచారణ వ్యవస్థలు చట్టప్రకారం పనిచేస్తున్నాయా?

వైసీపీ ప్రభుత్వ అవినీతిని, జగన్ రెడ్డి దోపిడీని ప్రజల్లోకి చంద్రబాబునాయుడు తీసుకెళ్లడంతో ఈ ప్రభుత్వానికి కూసాలు కదిలాయి. సాగునీటి



ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంతో జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగునీటి రంగానికి, ప్రాజెక్టుల వినాశనానికి ఎలా కారణమయ్యాడో చంద్రబాబు ఆధారాలతో సహా ప్రజలముందు ఉంచారు. చంద్రబాబు ప్రజలకు చెబుతున్న వాస్తవాలు జీర్ణించుకోలేక తమ బండారం బయటపడుతుందన్న అక్కసుతోనే వైసీపీ అయనపై దాడులకు పాల్పడింది. పెద్దిరెడ్డి నేతృత్వంలోని రౌడీల ముఠా, అంగళ్లు..పుంగనూరులో చంద్రబాబుపై హత్యాయత్నానికి పాల్పడింది. అది సఫలం కాకపోవడంతో చివరకు ఏంచేయాలా అని ఆలోచించి ఏమీ లేని స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో అవినీతి అంటూ కావాలని చంద్రబాబు పేరు చేర్చి, అన్యాయంగా అయన్ని జైలుకు పంపారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఏర్పాటు..దాని అమల్లో చంద్రబాబు పాత్రలేదని స్వయంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, అప్పటి ఆర్థికశాఖ కీలక అధికారి పీవీ రమేశ్ చెప్పారు. ప్రాజెక్ట్ లో భాగంగా యువతకు శిక్షణ అందించిన సంస్థలు సక్రమంగా, సమర్థవంతంగా పనిచేశాయని ఆయన చెప్పారు. నిజంగా స్కిల్ ప్రాజెక్ట్ లో అవినీతి జరిగితే, దాని అమల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు కల్లం అజయ్ రెడ్డి, ప్రేమచంద్రారెడ్డిలను వదిలేసి, చంద్రబాబుని తప్పుపట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రమేశ్ వ్యాఖ్యలు ఈ ప్రభుత్వానికి వినపడటం లేదా? అవినీతి లేనప్పుడు చంద్రబాబుపై ఎలా కేసుపెట్టారో సమాధానం చెప్పాలని నిలదీస్తుంటే, కేసు మేం పెట్టలేదు.. సీఐడీ పెట్టిందని వితండ వాదన మొదలెట్టారు. సీఐడీ తనకు తానే కేసు విచారణ చేపట్టి, ఎఫ్ఐఆర్ లో లేని చంద్రబాబు పేరుని రిమాండ్ రిపోర్ట్ లో చేర్చిందా? పోలీస్ విభాగం, సీఐడీ, ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సక్రమంగా, చట్టప్రకారం పనిచేస్తున్నారా? వారిని జగన్ రెడ్డి రాజ్యాంగం ప్రకారం పనిచేయనిస్తున్నారా? కొందరు అధికారుల్ని లొంగదీసుకొని వారితో నీతిమాలిన పనులుచేయిస్తున్న జగన్ రెడ్డి మొత్తం పోలీస్ వ్యవస్థనే దోషిని చేశాడు. ప్రభుత్వ విధానం సరైందే అయితే, చంద్రబాబు నిజంగా తప్పుచేసి ఉంటే అర్థరాత్రి విద్యుత్ నిలిపేయించి, చంద్రబాబుని అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? టీడీపీ నేతలు, మీడియావారిని పక్కకు నెట్టి, చంద్రబాబు ఉన్న ప్రాంతాన్ని పోలీసుల వలయంలోకి తీసుకొని, ఆయన ఉన్న బస్ డోర్లు బాది, ఆయన్ని అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది? చట్టప్రకారం అరెస్ట్ చేయడమంటే ఇలా దొడ్డిదారిన అర్థరాత్రి నిద్రపోతున్న వ్యక్తిని బలవంతంగా అదుపులోకి తీసుకోవడమా అని శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు.

### చంద్రబాబు తప్పు చేశారనడం సిగ్గుచేటు

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రౌడీలు, గూండాల అటకట్టించారు. వైసీపీ నేతలు, కార్యకర్తల రౌడీయిజాన్ని తొక్కేశారు. అది మనసులో పెట్టుకొనే అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి తన పార్టీని ప్రజలపైకి ఉసిగొలిపి, కొందరు పోలీసుల సాయంతో రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చాడు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు లు హరించేలా వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా దారుణాలకు తెగబడుతున్నా పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. 38 కేసుల్లో ముద్దాయిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి తనపై ఉన్న కేసుల్ని మేనేజ్ చేస్తూ, బెయిల్ పై బయట తిరుగుతుంటే, దానిపై స్పందించకుండా వైసీపీ నేతలు చట్టంపై తమకు, తమ నాయకుడికి మంచి గౌరవం ఉన్నట్టు మాట్లాడటం సిగ్గుచేటు. దుర్మార్గులకు వత్తాసు పలుకుతున్న పోలీసులు భవిష్యత్ లో వారి కుటుంబసభ్యులు ఎవరైనా వైసీపీ నేతల దుశ్చర్యలకు బలైతే ఏం చేస్తారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారు? సొంత పార్టీ నేతల్నే జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం ఏం చేసిందో పోలీసులకు కూడా బాగా తెలుసు. ఎంపీ రఘురామకృష్ణంరాజు మొదలు గ్రామాల్లోని ఎందరో నాయకుల్ని అన్యాయంగా ఇబ్బందులకు గురిచేశారు. కొందరిని దారుణంగా హింసించి చంపేశారు కూడా. పోలీసులు రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి గానీ పాలకులకు ఊడిగం చేయకూడదు. అంబేద్కర్ రాజ్యాంగం అమలుకోసం రాష్ట్రంలో పర్యటిస్తూ, ప్రజల కోసం పెద్దఎత్తున యజ్ఞం చేస్తున్న చంద్రబాబు లాంటి వ్యక్తిని అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం అంటే ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేయడమేనని తెలుసుకోవాలని శ్రీనివాసరెడ్డి హితవు పలికారు.

### చంద్రబాబుకు అవినీతి ఆపాదించాలనుకుంటే జనం నమ్మరు

నిప్పుకు చెద పట్టడం ఎంత నిజమో, చంద్రబాబు అవినీతి చేశారనడం అంతే నిజం. జగన్ రెడ్డి, అతని ప్రభుత్వం లేని దాన్ని ఉన్నట్టు నమ్మించి టీడీపీ అధినేతకు అవినీతి ఆపాదించాలని చూస్తే ప్రజలు నమ్మరు. టీడీపీ గుడిలో తీర్థం లాంటిదైతే, వైసీపీ గుడిసెలో కాసే గుడుంబా లాంటిది. చంద్రబాబు నాయుడు జైలు పాలు కావడంపై ప్రజలతో పాటు, మేధావులు, ప్రజాసంఘాలు ఆలోచించాలి. జైల్లో ఎలాంటి వారుంటారో ప్రభుత్వ న్యాయవాది పొన్నవోలు సుధాకరరెడ్డి చెప్పాల్సిన పనిలేదు. సూరి బావ కళ్లల్లో ఆనందం చూడటానికి పరిటాల రవిని చంపిన మొద్దు శీనును జైల్లో ఏం చేశారో, మొద్దుశీనును చంపిన ఓంప్రకాశ్ ఏమయ్యాడో పొన్నవోలుకు తెలియక పోయినా ప్రజలకు బాగా తెలుసు. జైల్లో జగన్ రెడ్డి దొంగస్వాముల్ని పెట్టాడనే, ప్రజలు, తెలుగుదేశం పార్టీ చంద్రబాబు భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. మంత్రులు, వైసీపీ నేతలు, ఆ పార్టీ న్యాయవాదుల వ్యాఖ్యలు గమనించే టీడీపీ న్యాయనిపుణులు చంద్రబాబు రక్షణపై న్యాయస్థానాల్లో పిటిషన్లు వేశారు. చంద్రబాబుపై వచ్చిన ఆరోపణలన్నీ దూదిపింజల్లా తేలిపోతాయి. ఆయన అగ్నిపునీతుడై కడిగిన ముత్యంలా ప్రజల్లోకి రావడం ఖాయం...దాన్ని ఎవరూ ఆపలేరని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

## చంద్రబాబు అరెస్ట్ అక్రమం
## ఏపీ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్
### వేసిన మాజీ ఏజీ దమ్మాలపాటి

అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి అరెస్ట్ అక్రమమంటూ మాజీ ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్ రాష్ట్ర హైకోర్టులో మంగళవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబుకు విజయవాడలోని ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్నారు. కాగా చంద్రబాబు అరెస్ట్ అక్రమమని తన పిటిషన్ లో దమ్మాలపాటి పేర్కొన్నారు. గవర్నర్ అనుమతి లేకుండానే ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు లంచ్ మోషన్ పిటిషన్ ను హైకోర్టు విచారణకు స్వీకరించింది. పిటిషన్ పై బుధవారం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## పత్రాల పరిశీలనకు బాబు లాయర్లకు అనుమతి

స్కిల్ డెవలప్మెంట్ కేసు పత్రాల పరిశీలనకు చంద్రబాబు తరపు లాయర్లకు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి అనుమతించారు. సోమవారం నాడు చంద్రబాబు హౌస్ కస్టడీకి సంబంధించిన పిటిషన్‌తో పాటు డాక్యుమెంట్ల పరిశీలనకు అనుమతిని కోరుతూ కోర్టులో లాయర్లు పిటిషన్ దాఖలు చేశారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు హౌస్ కస్టడీ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. ఈ తీర్పు తర్వాత.. చంద్రబాబు లాయర్ల వినతిని కోర్టు అనుమతించింది. ప్రస్తుతం డాక్యుమెంట్లను సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, ఆయన టీమ్ నిశితంగా పరిశీలిస్తోంది. అనంతరం వారికున్న అభ్యంతరాలను కోర్టుకు దృష్టికి తీసుకెళ్లే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత సీఐడీ, చంద్రబాబు తరపున లాయర్లు వాదనలు జరిగే అవకాశాలు ఉన్నాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## నేడు ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్

ఇదిలా ఉంటే.. చంద్రబాబుపై నమోదైన అక్రమ కేసుల్లో బెయిల్ పిటిషన్‌లు దాఖలు చేయాలని న్యాయవాదులు నిర్ణయం తీసుకున్నారు. బుధవారం ఉదయం పిటిషన్‌లను దాఖలు చేయడానికి చంద్రబాబు తరపు న్యాయవాదులు సర్వం సిద్ధం చేసుకున్నారు. ఇప్పటికే హౌస్ కస్టడీని తిరస్కరించడంతో రేపు వేయబోయే పిటిషన్లపై ఏసీబీ కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై టీడీపీ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది.

## చంద్రబాబు అక్రమ అరెస్టు ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చ

- పోలంరెడ్డి దినేష్ రెడ్డి



కోవూరు (చైతన్య రథం): టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చని నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నార్తురాజుపాలెంలో ఉన్న పీఎస్ కల్యాణ మండపంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాలుగు రోజులుగా రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించే ప్రతి ఒక్కరి హృదయం ద్రవిస్తోందని అన్నారు. ఎమ్మెల్యే ప్రసన్నకు చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. త్వరలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. సమావేశంలో నాయకులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, చెముకుల చైతన్య, చెక్కమదన్, గరికపాటి రాజేంద్రకుమార్, ఇంతా మల్లారెడ్డి, పల్లంరెడ్డి బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గం
## అమెరికాలోని ప్రవాసాంధ్రుల ఆందోళన



జాక్సన్ విల్లే(అమెరికా): తెలుగుజాతిని అభివృద్ధి పథంలో నిలిపిన చంద్రబాబు అరెస్ట్ దుర్మార్గమని అనిల్ యార్లగడ్డ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్ విల్లే నగరంలో ప్రవాసాంధ్రుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సుమంత్ ఈదర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు చేతబూని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విధ్వంస విధానాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు మద్దతుగా తమ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అనిల్ యార్లగడ్డ మాట్లాడుతూ.. తెలుగుజాతి దార్శనికుడు చంద్రబాబు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న పరిశ్రమలు తరలివెళ్తున్నాయి. త్వరలోనే ప్రజలు ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడతారన్నారు. జాక్సన్ విల్లే నగర అధ్యక్షులు ఆనంద్ తోటకూర మాట్లాడుతూ... చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఎలాంటి మచ్చ లేకుండా పరిపాలన సాగించారు. విప్లవాత్మక నిర్ణయాల ద్వారా లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపారు. అలాంటి వ్యక్తిని కనీస ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. సుమంత్ ఈదర మాట్లాడుతూ.. నిజాయతీకి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు. పగ, ప్రతీకారమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాలన సాగుతోంది. అభివృద్ధిని కాలరాసి ప్రత్యర్థులను జైలుకు పంపడమే లక్ష్యంగా తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ లో ఎలాంటి అవినీతి జరగకపోయినా చంద్రబాబుని దుర్మార్గంగా అరెస్ట్ చేశారన్నారు. తక్షణమే ఆయనను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు బాబు కొర్రపాటి, కార్యదర్శి నిమ్మల మన్నె, సోషల్ మీడియా సమన్వయకర్త అనంద్ వక్కలగడ్డ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రాష్ట్రానికి శత్రువా?

# ఆయన చేసిన నేరం ఏమిటి ?

భారతదేశ చరిత్రలో ఏరాజకీయ నాయకుడిని కూడా సీబీఐ కేసుల్లో ఇన్ని కోణాలు ఉన్న ఇలాంటి అవినీతి కేసును నా సర్వీసులో చూడలేదని సీబీఐ డైరెక్టర్ వ్యాఖ్యానించిన సందర్భం లేదు. అంతేకాదు ఇంత తక్కువ సమయంలో ఇన్ని వేల కోట్లు ఎలా సంపాదించారని దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తులు ప్రశ్నించిన సందర్భం కూడా లేదు. ఇలాంటి జగన్ రెడ్డి నీతి మంతుడా? సత్య సంధుడా? చంద్రబాబు అవినీతి పరుడా? చంద్రబాబు అవినీతి పరుడు అనడానికి సిగ్గు అనిపించడం లేదా వైసీపీ నాయకాంలకు.? 2004 ఎన్నికల ముందు ఇల్లు అమ్ముకోవాల్సిన పరిస్తితిలో వున్నామని మొరపెట్టుకున్న జగన్‌రెడ్డి కుటుంబానికి 2004 - 2009 మధ్య కాలంలో లక్షల కోట్ల ఆస్తి ఎలా పోగు పడింది? ఇప్పుడు ఉంటున్న తాడేపల్లిప్యాలెస్, బెంగుళూరు, హైదారాబాద్, కడప, ఇడుపులపాయ ఇలా అనేక చోట్ల రాజప్రసాదాలు ఎలా నిర్మించారు? ఇన్ని వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యం స్థాపించడం ఎలా సాధ్యమైందో ప్రజలకు చెప్పగలరా? చంద్రబాబును నిందించే ముందు, కక్ష సాధించే ముందు మీ తండ్రి హయాంలో జరిగిన అవినీతికి, అక్రమాలకు, అకృత్యాలకు, మీపై వున్న కేసులకు సమాధానం చెప్పాలి జగన్ రెడ్డి. అవినీతితో కుల్లి కంపు కొడుతున్న వైసీపీ నాయకులు కూడా చంద్రబాబుని విమర్శిస్తూ నీతులు చెప్పడం చూసి జనం నవ్వుకొంటున్నారు. రాజ్యాంగ వ్యవస్థలను, రాష్ట్ర బడ్జెట్లను గుల్లబార్చి ప్రజా ప్రయోజనాలు పొట్టనపెట్టుకొని వేలకోట్ల రూపాయలు కూడబెట్టిన దోపిడీ రాజ్యానికి వారసుడు జగన్‌రెడ్డి కాదా? కొండలు, భూములు, ఇసుప ఘనులు మింగిన ఘనుడు జగన్. అవినీతిరహిత, పారదర్శకమైన పరిపాలన, జవాబుదారీ అంటూ ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నీతులు చెప్పడం చూసి గురివిందలు సిగ్గు పడుతున్నాయి. మరి సిబిఐ నిగ్గుతేల్చిన రూ.43వేలకోట్ల రూపాయలు, 33 కేసులు సంగతి ఏమిటో బ్రోకర్ సజ్జల సమాదానం చెప్పాలి

ఇప్పటి వరకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది కానీ మొన్న విజయవాడ ఏసీబీ కోర్టులో జరిగిన పరిణామాలతో న్యాయవ్యవస్థ పై కూడా నమ్మకం పోయింది. న్యాయ వ్యవస్థ తన విశ్వసనీయతను తానె చంపుకుంటుంది. ప్రతి వ్యవస్థలోనూ జవాబుదారీతనం ఉండాలని న్యాయం స్థానాలు చెబుతుంటాయి. మరి అదే జవాబుదారీతనం కోర్టులకు ఉండాల్సిన అవసరం లేదా? ఏసిబి కోర్టులో సిఐడి వారు చంద్రబాబుకు ఏ రూపంలో, ఎక్కడ డబ్బులు అందినట్లు ఏ అధారాలు చూపించారని చంద్రబాబుకి రిమాండ్ విధించింది న్యాయ వ్యవస్థ? అన్ని వ్యవస్థలను తన తాబేదారులుగా మార్చిన విధంగానే చివరికి న్యాయవ్యవస్థను కూడా తన తాబేదారుగా మార్చుకున్నారు. నిన్న ఎసిబి కోర్టు చంద్రబాబును రిమాండ్‌కు పంపిన వ్యవహారం అంతా అనుమానాస్పదమే... ఏదో జరిగిందన్న అనుమానం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం కోర్టు మార్గదర్శక సూత్రాలకు, సహజ సూత్రాలకు విరుద్ధంగా తీర్పులిచ్చే న్యాయమూర్తులపై చర్యలు తీసుకోవాలి. తాము ఇచ్చే తీర్పులు సమాధానం చెప్పవలసిన అవసరం లేదన్న భావంతో కొందరు ఇష్టం వచ్చినట్లు తీర్పులు ఇస్తున్నారు. న్యాయమూర్తులు తమకు తోచిన విధంగా తీర్పులు ఇచ్చుకొంటూ పోతున్న తరుణంలో న్యాయమూర్తులను జవాబుదారీ చేసే విధంగా చట్టం తేవాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు ఒక న్యాయమూర్తి తప్పుడు తీర్పు ఇస్తే దానిని మరో న్యాయస్థానం కొట్టివేస్తుంది. అయినా తప్పుడు తీర్పు ఇచ్చిన న్యాయమూర్తిపై మాత్రం చర్యలుండవు. కొందరు న్యాయమూర్తులు, బెదిరింపులకు, నోట్ల కట్టలకు లొంగిపోయి న్యాయాన్యాయాలను తుంగలో తొక్కి ఇష్టాను తీర్పులు ఇస్తూ నీతిమంతులను కూడా బలి చేస్తున్నారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా వ్యవహరించవలసిన వ్యవస్థలు చుట్టాలుగా మారుతున్నాయి. కేవలం బెయిల్‌పై వున్న వ్యక్తి రాజ్యం ఏలుతుంటే, ఏ తప్పు చెయ్యని వ్యక్తిని అన్యాయంగా జైలుకు పంపింది ఈ న్యాయవ్యవస్థ. న్యాయస్థానాలు వున్నది ఎవరికోసం? దొంగలను కాపాడటానికి, నీతిమంతులను జైలుకు పంపడానికా?

ఏ తప్పు చెయ్యని, నిత్యం, నా రాష్ట్రం, నా ప్రజలు అంటూ తపన పడే చంద్రబాబును తన వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నారని జగన్‌రెడ్డి... చంద్రబాబును శత్రువుగా చూస్తున్నారు. ఆయన చేసిన నేరం ఏమిటి? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా, ప్రస్తుత ఏ.పి ప్రతి పక్షనాయకుడుగా ఉన్న చంద్రబాబునాయుడు ఏనాడు రాష్ట్రప్రయోజనాలు, ప్రజాప్రయోజనాలు విస్మరించలేదు. రాజీపడలేదు. ఏనాడూ అవసరాల కోసం రాష్ట్రప్రయోజనాలు తాకట్టు పెట్టలేదు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబును శత్రువుగా పరిగణిస్తూ ఆయనపై పగ, ప్రతీకారంతో రగిలిపోతూ ఏదో విధంగా అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి వేధిస్తున్నారు. ఆయన చేసిన నేరం ఏమిటి? ఆంధ్రాభ్యుదయం కోరి అవమానాలను భరిస్తూ, అందరి కోసం రెక్కలు ముక్కలు చేసుకొని పడగొట్టిన రాష్ట్రాన్ని నిబెట్టడం చంద్రబాబు చేసిన నేరమా? అమరావతి రాజధానిని ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మించి ఆంధ్రుల ఆత్మవిస్వాసాన్ని శిఖర సమానంగా నిలపాలని ప్రణాళిక సిద్ధం చెయ్యడం చంద్రబాబు చేసిన నేరమా?భవిష్యత్ అవసరాలకు ఎదురు కాబోయే సవాళ్ళను ఎదుర్కొనే విధంగా అమరావతి రాజధాని కి బలమైన పునాదులు వేయడం,ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా,ఉజ్వల మైన,విభిన్న మైన,సమ్మిళితమైన,అధునాతనమైన నగరంగా రాజధాని ఉండాలని అద్భుత ప్రణాళికతో ప్రభుత్వం వద్ద చిల్లి గవ్వ లేకపోయినా రైతులను మెప్పించి,వారు కోరిన విధంగా ప్యాకేజి ఇచ్చి వారికి నష్టం లేకుండా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా 28 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా భూములు ఇచ్చే విధంగా చేసి దేశానికే ఆదర్శంగా నిలపడం చంద్రబాబు చేసిన నేరమా?

విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేసేందుకు, ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి రాత్రి, పగలు శ్రమించి కాలంతో పోటీపడి తప్పుచేశారా? నిరుపేదల జీవితాల్లో వెలుగులు పూయించడమే లక్ష్యంగా అన్ని వర్గాల అభ్యున్నతికి అనేకరకాల పథకాలకు రూపకల్పన చేసి మీ భవిష్యత్తు నా బాధ్యత అంటూ భరోసాగా నిలిచి చంద్రబాబు తప్పుచేశారా? దేశ దేశాలు తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టి అనేక పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు కృషిచేసి తప్పుచేశారా? కరువు జిల్లా అనంతపురం జిల్లాలో ప్రతిష్టాత్మక కియా కార్ల కంపెనీని తీసుకొచ్చి చంద్రబాబు తప్పు చేశారా? రూ 15 వేలకోట్ల రుణమాఫీ చేసి రైతులకు వెన్నుదన్నుగా నిలిచి చంద్రబాబు తప్పు చేశారా? అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి అభాగ్యులకు ఐదు రూపాయలకే పట్టెడన్నం అందించి చంద్రబాబు తప్పుచేశారా? కష్టాల సుడిగుండంలో చిక్కుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధిబాట పట్టించడానికి అహర్నిశలు శ్రమపడి చంద్రబాబు తప్పుచేశారా? విభజన అనంతరం దిక్కుమొక్కు లేకుండా అనాథగా మారిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దశ,దిశ కల్పించి చంద్రబాబు తప్పుచేశారా? స్వార్థ పాలకులు కుప్పకూల్చిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టడానికి ఒక సైనికుడిలా యుద్ధం చేయడం చంద్రబాబు చేసిన తప్పా? విద్యుత్ వ్యవస్థ కుప్పకూలి రోజుకు ఐదారు గంటలు కరెంటు ఇవ్వని దుస్థితిలో అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించి 24గంటల విద్యుత్ సరఫరా ప్రజలకు అందించి చంద్రబాబు తప్పుచేశారా? విడిపోతే జీతాలు కూడా ఇవ్వలేమన్న భయం నుండి బయటపడి సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కంటే అధిక మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు పెంచి ఉద్యోగులకు అండగా నిలిచి చంద్రబాబు తప్పుచేశారా? అచేతనంగా నిలిచిన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారో లేదో అన్న సందేహాలు వున్న పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే అనుకూలమైన రాష్ట్రంగా నవ్యాంధ్ర ను మొదటి స్థానంలో నిలిపి చంద్రబాబు తప్పుచేశారా? ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా మార్చడంకోసం సాగునీటి రంగానికి ఐదేళ్లలో రూ.70వేలకోట్లు ఖర్చుచేసి చంద్రబాబు తప్పుచేశారా?.

అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. కానీ అధికార పార్టీ నాయకులు అధికారం ఉందని మిడిసి పడుతున్నారు.తిరుగులేని ప్రజాభిమానంతో గెలిచి మాకు తిరుగు లేదు,ఎదురులేదు అని విర్ర వీగిన వారు ఎంతో మంది కాలగర్భంలో కలిసి పోయిన వాస్తవాలు గుర్తించాలి. ఉగాండా మాజీ అధ్యక్షుడు ఈ దీ అమీన్,లిబియా మాజీ అధ్యక్షుడు కల్నన్ గడాఫీ,మొదలైన వారికి చివరి రోజులు ఎలా గడిచాయో కళ్ళ ముందు కనిపిస్తున్న సజీవ సాక్ష్యాలు.జగన్ ముఖ్యమంత్రి గా వున్నారు కనుక పోలీసులు సెల్యూట్ చేస్తారు.అధికారులు చేతులు కట్టుకొని మీరు చెప్పినట్లు తలలు ఊపుతారు, మీరు చెయ్యమన్నట్లు చేస్తారు.మరి కొందరు మీరు వేసే బిస్కెట్లకు అహా,ఒహో అంటూ భజన చేస్తారు. అన్ని రోజులు మీవి కావని వైసిపి నాయకులు గుర్తుపెట్టుకోవాలి. జగన్ పగ,ప్రతీకార రాజకీయం హద్దులు దాటింది..నాలుగున్నరేళ్లుగా గతాన్ని తవ్వడం తప్ప రాష్ట్రానికి ఎం చేశారని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించి వారి గొంతులు నొక్కాలని చూడటం నిరంకుశ పాలనకు నిదర్శనం. ఏ నియంతల పాలనలో లేని విద్వేషం ,కక్షసాధింపు రాజ్యమేలుతుంది .రాష్ట్రాన్ని మనుషులు పాలిస్తున్నారా? రాక్షసులు పాలిస్తున్నారా ?అన్న మానం కలుగుతుంది.ప్రజలకు మేలుచేసి వారి మెప్పు పొంది రాజకీయంగా బలపడటానికి ప్రయత్నించవచ్చు,కానీ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ని అధికారంతో అణచివేచి తప్పుడు కేసులు పెట్టి, లొంగ తీసుకొని రాజకీయంగా బలపడాలి అనుకోవడం, అనైతికం. నయా హిట్లర్ ముస్సోలినీ కలగలిసిన వ్యక్తి జగన్.ఒక్క చాన్సు ఇవ్వండి అని అడిగి అధికారంలోకి వచ్చింది ప్రతిపక్షాన్ని దెబ్బతీయడానికే తప్ప ప్రజల్ని ఉద్ధరించడానికి కాదని జగన్ చర్యల ద్వారా అర్థం అవుతుంది ,నియంతలు పాలకులు అయితే పరిపాలన ఇలానే వుంటుంది.ఫాసిస్టు పాలనలో జరుగుతున్న అవినీతిని,అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలసింది నవ్యాంధ్రా సమాజమే.

---

రాజకీయ దురుద్దేశంతోనే

## చంద్రబాబుపై అక్రమ కేసులు

- ఖండించిన జార్ఖండ్ అసెంబ్లీ స్పీకర్ సీపీ సింగ్,
- జార్ఖండ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంధు టిర్కీ





జగన్ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేయడాన్ని వివిధ రాజకీయ పార్టీల నేతలు ఖండిస్తున్నారు. ఏపీ ప్రభుత్వ చర్యను పార్టీలకు అతీతంగా ముక్తకంఠంతో ప్రశ్ని స్తున్నారు. ఇప్పటికే బంగాల్ సీఎం మమతా బెనర్జీ, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్.. చంద్రబాబు నాయుడు అరెస్టుపై స్పందించారు. రాజకీయ కక్షతో అరెస్టులకు పాల్పడడం సరికాదని పేర్కొన్నారు. తాజాగా... జార్ఖండ్ అసెంబ్లీ మాజీ స్పీకర్, రాంచీకి చెందిన బీజేపీ ఎమ్మెల్యే సీపీ సింగ్.. చంద్రబాబు నాయుడు అరెస్టుపై స్పందించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో దోషులెవరో కోర్టు నిర్ణయిస్తుందని అన్నారు.

అధికారపార్టీ ఉద్దేశపూర్వకంగా చంద్రబాబునాయుడును అరెస్టు చేసిందన్న.. టీడీపీ నేతల ఆరోపణలు వాస్తవమే అనిపిస్తోందని పేర్కొన్నారు. జార?ండ్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బంధు టిర్కీ స్పందిస్తూ.. రాజకీయ విద్వేషంతో చర్యలు తీసుకోవడం సరికాదని అన్నారు. ఇటీవలి కాలంలో ఈ తరహా ట్రెండ్ ఎక్కు వైందని, అందుకే రాజకీయ దురుద్దేశంతో ఎలాంటి చర్యలు తీసుకోకూడదని బంధు టిర్కీ తెలిపారు.

---

బాబు అరెస్ట్‌ను ఖండించి, 'మేఘా' కంపెనీలో

## పదవికి రాజీనామా చేసిన మాజీ ఐఏఎస్ పీవీ రమేశ్

- స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో నిజం లేదంటున్న రమేశ్



హైదరాబాద్ : ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అరెస్టయిన స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో నిజం లేదని ప్రకటించి వార్తల్లో నిలిచిన మాజీ ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ మేఘా కంపెనీలో సలహాదారు పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో పదవి నుంచి తప్పుకుంటు న్నట్టు మేఘా కంపెనీకి రమేశ్ లేఖ రాశారు. ఐఏఎస్‌గా రిటైరైన తర్వాత ఏపీ ప్రభుత్వంలో సలహాదారుగా ఆయన పని చేశారు. అనంతరం మేఘా కంపెనీలో చేరి సలహాదారుగా పీవీ రమేశ్ సేవలు అందిస్తున్నారు. చంద్రబాబు అరెస్టును తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన ఉన్నట్టుండి మేఘా కంపెనీ నుంచి వైదొలగడం చర్చనీయాంశమైంది.

స్కిల్ డెవప్‌మెంట్ కేసులో నిజానిజాలను సోమవారమే ప్రెస్ మీట్ పెట్టి వెల్లడిస్తానని రమేశ ప్రకటించారు. కానీ, ఆ ప్రెస్‌మీట్ జరగలేదు. తమ కంపెనీలో పని చేస్తూ ప్రెస్‌మీట్ పెట్టొద్దని 'మేఘా' ఆయనకు సూచించిందని, ఈ విషయంలో మీడియాతో మాట్లాడాలంటే ముందుగా సలహాదారు పదవికి రాజీనామా చేయాలని ఆదేశించినట్టు వార్తలు వచ్చాయి.

ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యనేతలు మేఘా కంపెనీ పెద్దలపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. అయితే, తనను రాజీనామా చేయమని 'మేఘా' ఆదేశించలేదని రమేశ ట్వీట్ చేశారు. మేఘా నుంచి వైదొలిగిన నేపథ్యంలో రమేశ్ ప్రెస్ పెట్టి స్కిల్ డెవప్‌మెంట్ కేసు గురించి మాట్లాడే అవకాశం ఉంది.

# బూటకపు కేసులతో భయపెట్టలేరు

**- వ్యవస్థలపై నమ్మకంపోతే ప్రజాస్వామ్యం మనుగడే ప్రశ్నార్ధకం : మాజీ మంత్రి ప్రత్తిపాటి**



గుంటూరు (చైతన్యరథం): ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వ బూటకపు కేసులకు భయపడేది లేదని... అరాచకాలపై పోరాటం ఆపేది లేదని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నేరస్థుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏమవుతుందో అని ప్రజలంతా ఆందోళనలో ఉన్నారని అవేదన వ్యక్తం చేశారు. పరిపాలన చేతకానివాడు సీట్లు కూర్చుంటే ఏ విధంగా ఉంటుందో ప్రజానీకానికి జగన్ పూర్తిస్థాయిలో తెలియజేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు తప్పు చేశారంటే రాష్ట్ర ప్రజలతో పాటు దేశం కూడా నమ్మడం లేదని అన్నారు. చంద్రబాబు కోసం త్యాగాలకు సిద్ధపడాల్సిన సమయం ఆసన్నమైందని.. గతంలో చేసిన ధర్నాలు, నిరసనలు, రాస్తారోకో ఒకెత్తైతే.. ఇప్పటి నుంచి మరో ఎత్తు అని తెలిపారు. గుంటూరులోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో టీడీపీ నేతలతో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు భయపడి వెనక్కి తగ్గితే పార్టీకి, నాయకులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చిన దగ్గర్నుంచి జగన్ తట్టుకోలేకపోతున్నారని.. ఓర్చుకోలేక అణచివేతలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనే దుర్మార్గపు ఆలోచనకు జగన్ వచ్చారని మండిపడ్డారు. యువగళంతో ప్రజల మధ్య లోకేష్ మాస్ నాయకుడిగా ఎదిగారని.. అది చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. చంద్రబాబు, లోకేశ్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి బరితెగించి చంద్రబాబుపై అక్రమ కేసులతో జైల్లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా రాళ్ల దాడి చేశారని.. గతంలోనూ నందిగామ, అమరావతి, యర్రగొండపాలెం లోనూ వైసీపీ రాళ్లదాడికి పాల్పడిందని గుర్తు చేశారు. చంద్రబాబు, లోకేష్‌ను తొక్కేస్తామని చెబుతున్న వారినే ప్రజలు పాతాళానికి తొక్కేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వ్యవస్థలను ప్రభావితం చేస్తూ బయట తిరుగుతుంది ఎవరో విజయసాయిరెడ్డి గుర్తించుకోవాలని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఏ తప్పు చేయలేదు కాబట్టే ఈడీ అధికారులు ఏం చేయలేకపోయారని.. ఇదే కేసులో ఈడీ అరెస్టు చేసిన వారికి బెయిల్ కూడా వచ్చిందని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సంబంధం ఉన్న అధికారులను పక్కనబెట్టి.. సంబంధం లేని చంద్రబాబుపై కుట్రపూరితంగా కేసు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తప్పేమీ లేదని అప్పటి ఆర్థికశాఖ ఉన్నతాధికారి పీవీ రమేశ్ స్పష్టంగా చెప్పినా.. దానిపై కూడా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవస్థలను ప్రభావితం చేయడం దేశానికి, ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని అన్నారు. వ్యవస్థలపై నమ్మకంపోతే ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు.

## గుడివాడలో టీడీపీ నేత వెనిగండ్ల రాముపై కేసు నమోదు

- బంద్ లో పాల్గొన్న మరో 40 మందిపై కూడా కేసులు



గుడివాడ (చైతన్యరథం): తెలుగుదేశం అధినేత చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మొన్న రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో తెలుగుదేశం నేతల పట్ల పోలీసులు దారుణంగా ప్రవర్తించారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలను తన్నుకుంటూ, ఈడ్చుకుంటూ లాక్కెళ్లారు. టీడీపీ నేతలపై పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల తెలుగుదేశం నాయకులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ క్రమంలో ఆందోళనలు నిర్వహించినందుకు పార్టీ నేతలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. 144 సెక్షన్ అతిక్రమించి ఆందోళనలు చేశారంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో గుడివాడలో ఆందోళనలు నిర్వహించినందుకు టీడీపీ నేతలపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

తెలుగుదేశం నేతలు వెనిగండ్ల రాము, వెనిగండ్ల రామకృష్ణ, కడియాల గణేష్ మరో 40 మందిపై ఐపీసీ 341,143,188, ఆర్-డబ్ల్యూ 149 సెక్షన్ల కింద కేసులు నమోద˘య్యాయి. 144 యాక్టును అతిక్రమించి చట్టవిరుద్ధ కార్యక్రమాలకు పాల్పడ్డారంటూ అభియోగాలు మోపారు. యూట్యూబర్ ఫిర్యాదు మేరకు రాము అనుచరుడు సందీప్‌పై 427, 324, 506 ఐపీసీ సెక్షన్ల కింద మరో కేసు నమోదు చేశారు.

# చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

- జగన్మోహన్ రెడ్డి పైశాచిక ఆనందానికి నిదర్శనం ఈ చర్య
- ప్రసన్న కుమార్ రెడ్డిని చూసి నీతి నిజాయితీలు సిగ్గు పడుతున్నాయి
- నిజాయితీ గురించి ప్రసన్న మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు
- తెలుగుదేశం శ్రేణులు ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టాలి
- పోలంరెడ్డి దినేష్ రెడ్డి



రాజుపాలెం (చైతన్యరథం) : కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం కల్యాణ మండపంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ..గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్ర భవిష్యత్తు గురుంచి ఆలోచించే ప్రతీ ఒక్కరికీ హృదయం ద్రవిస్తొంది అని ఒక విజనరీ నాయకుడిని అరెస్ట్ చేయడం అత్యంత పైశాచిక చర్య అని ప్రజలు బాధపతున్నారని తెలిపారు. పోలీసులు కోర్టులు ప్రవతుస్తున్న తీరు అత్యంత అభ్యంతరకరంగా ఉందని కేసులో 36 వ ముద్దాయి గా వ్యక్తి ఒక్కసారిగా ఏ1 గా ఎలా మారారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రసన్న కుమార్ రెడ్డి నీతి నిజాయితీ లు గురుంచి మాట్లాడుతుంటే నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారు సిగ్గు పడుతున్నారని ఎద్దేవా చేశారు చంద్రబాబు నాయుడుని విమర్శించే అంత నిజాయితీ నీకు ఎక్కడది అని విమర్శించారు.

లక్ష్మి పుత్రుడు గా వసూల్ రాజాగా పేరుగాంచిన ప్రసన్న సూటుకేసు లేనిదే హైద్రాబాద్ పోని ప్రసన్న చంద్రబాబు నాయుడు గురుంచి మాట్లాడటం సిగ్గుచేటు అని తెలిపారు. అతి త్వరలోనే మా నాయకుడు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని ఈ ఆర్థిక ఉగ్రవాదిని ప్రజలు జైలుకు పంపిస్తారని తెలిపారు.

## చంద్రబాబు అరెస్టు వార్తను విని గుండెపోటుతో మరణించిన గండమాల వెంకటేశ్వర్లు

- భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులర్పించిన టీడీపీ జాతీయ కోశాధి కారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం) : జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త అయిన గండమాల వెంకటేశ్వర్లు గత మూడు రోజుల నుండి చంద్రబాబు నాయుడు అరెస్టును టీవీలో పదేపదే చూస్తూ ఉత్కంఠతో భరించలేని స్థితిలో గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య బలుసుపాడు గ్రామంలో వారి గృహానికి వెళ్లి వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగ వంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బలుసుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాబు తో నేను బ్రోచర్ విడుదల చేసిన అనగాని



**గుంటూరు (చైతన్యరథం):** ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ విస్తృత స్థాయి సమావేశం జరిగిన తరువాత గుంటూరులో అనగాని సత్యప్రసాద్ గృహము నందు రేపల్లె నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతలతో సమావేశమైన మన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బాబుతో నేను బ్రోచర్ విడుదల చేశారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన తెలుగు యువత

- రాజంపేట పార్లమెంటు కార్యాలయంలో విలేకరుల సమావేశం
- మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ



**మదనపల్లి (చైతన్యరథం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దామనుకున్న చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయడం మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ ఖండిచారు. నారా చంద్రబాబునాయుడు ని అక్రమంగా ఆరెస్ట్ చేయడం రాష్ట్రంలోని యువత ఖండిస్తుంది. తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లిమెంట్ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో అరుణ్ తేజ మాట్లాడుతూ.. యువత భవిష్యత్‌కు కల్పించాలనే ఉద్దేశంతో 2013లో గుజరాత్‌లో పెట్టిన ప్రాజెక్ట్‌ను అధికారులు అధ్యయనం చేసి మన ఆంధ్రప్రదేశ్ లో వున్నా నిరుద్యోగ యువతకి ఉద్యోగాలు కల్పించడానికి ఉపయోగ పడుతుందనే ఉద్దేశంతో 2015లో నారా చంద్రబాబు నాయుడు సిమెన్స్ ఇండస్ట్రీల్ సాఫ్ట్వేర్ ఇండియా మరియు డిజైన్ టెక్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, ఆంధ్ర ప్రదేశ్ స్కిల్స్ ద్వారా 2,13,000 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియ చేస్తున్నామన్నారు.

ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2019లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది అంటే కారణం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే అని అన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దృఢమైన నైపుణ్య వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోని నాలెడ్జ్ మరియు స్కిల్స్ హబ్‌గా మార్చడం తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా తీసుకొంది. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన ఉద్యోగులను అందించ టమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత లో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేసారని జగన్‌కి గుర్తుచేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ, మదనపల్లి మండల అధ్యక్షులు ముద్దుకృష్ణ, మదనపల్లి టౌన్ ప్రెసిడెంట్ ప్రణయ్ రాయల్, తెలుగుయువత నాయకులు గండికోట గణేష్ కుమార్ మరియు మున్నా నాయక్ పాల్గొన్నారు.

## గుంటూరులో విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన బాలకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): ఉమ్మడి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన హిందూపురం శాసనసభ్యులు నటరత్న నందమూరి బాలకృష్ణకి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గుంటూరు పశ్చిమ టిడిపి ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్రతో మరియు తెలుగుదేశం పార్టీ మరియు తెలుగుయువత నాయకులతో కలిసి గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఘనస్వాగతం పలికారు.

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్,రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కుర్రి శివా రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు పంచుమర్తి శేషు,జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు నాగంటి సత్య హర్ష ,అధికార ప్రతినిధి షేక్ షుకూర్,సింగు గోపి,ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,గుంటూరు తూర్పు తెలుగుయువత ఉపాధ్యక్షులు ఎస్ డి జిలాని, తూర్పు కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు,నాగ మల్లేశ్వరావు, చింతా వినోద్, పృథ్వి సాయి,బుల్లా కుమార్ బాబు,చిక్కాల శివ,సుంకర కళ్యాణ్,హరీష్ , నవీన్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయ కక్షసాధింపుతోనే చంద్రబాబుపై కేసులు

**- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు**



నూజివీడు (చైతన్యరథం): స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో కీలక పాత్ర పోషించిన అధికారులను హక్కున చేర్చు కొని జగన్ రెడ్డి వారిపై ఎటువంటి చర్య లు తీసుకోకుండా రాజకీయ కక్ష సాధిం పు తోనే చంద్రబాబు నాయుడుపై సిఐడి సాయంతో అక్రమ కేసులకు దిగుతున్నారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంకి సంబం ధించి 2017 లో అప్పటికే గుజరాత్ తదితర రాష్ట్రాలలో అమలులో ఉన్న దానిని యధావిధిగా అమలు పరిచేందుకు సిమెన్స్ ఇండస్ట్రియల్ సాఫ్ట్వేర్ ఇండియా (సిమెన్స్ సాఫ్ట్ వేర్) మరియు డిజైన్ టెక్ సంస్థలతో కంపెనీ ఒప్పందం చేసుకోవడం జరిగింద న్నారు. దీనికి సంబంధించి ఉన్నత అధికారులకు కొందరు గుజరాత్ వెళ్లి అధ్యయనం చేయడం కూడా జరిగిందన్నారు.

ఈ ప్రోగ్రాంను ఆమోదించింది అజయ్ కలాం రెడ్డి అని సదర్ వ్యక్తిని మాత్రం జగన్ రెడ్డి అక్కున చేర్చుకోవడంలో ఆంతర్యం ఏమిటి అన్నారు. సిఐడి రిపోర్ట్ లో అసలు ఆ డబ్బు ఎక్కడికి వెళ్ళిందో తెలియదని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని ఎక్కడికి వెళ్లిందో తెలిస్తే కదా డబ్బులు దుర్వినియోగం అయిందో లేదో తెలుస్తుం దని గతంలో ఈ విషయమై కోర్టు చివాట్లు పెట్టిన అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఏది ఏమైనా టీడీపీ అధినేత చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆయన తెలిపారు. అక్రమ కేసుల బనాయింపుపై టీడీపీ అధ్వర్యంలో వరుస నిరసనలు చేపట్టడంతో పాటు ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లి జగన్ రెడ్డి తీరును ఎండగట్టేందుకు టీడీపీ శ్రేణులు ముందుకు సాగాలని ముద్దరబోయిన అన్నారు.

## రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధించడానికి

# ప్రవేటు సైన్యంగా తయారైన ఏపీ సీఐడీ

**- టీడీపీకి న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉంది. ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తాం**

**- తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్**




విజయవాడ పశ్చిమ (చైతన్యరథం) : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధించడానికి ఒక ప్రవేటు సైన్యం మాదిరిగా ఆంధ్రప్రదేశ్ సీఐడీని ఉపయోగించుకుంటున్నారని విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అశోక్ నగర్లోని తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. యువతకు భవిష్యత్తు కల్పించాలనే మంచి ఉద్దేశ్యంతో 2013 సంవత్సరంలో గుజరాత్లో పెట్టిన ప్రాజెక్టును ఇక్కడి అధికారులు అధ్యయనం చేసి సిఫారస్సు చేశారని, గుజరాత్తో పాటుగా 8 రాష్ట్రాల్లో పనిచేస్తున్న సీమెన్స్ ఇండస్ట్రీయల్ సాఫ్ట్వేర్ ఇండియా (సీమెన్స్ సాఫ్ట్వేర్), డిజైన్ టెక్ సంస్థలతో 8 రాష్ట్రాలతో అక్కడి ప్రభుత్వాలు కుదుర్చుకున్న షరతులపైనే అదే మొత్తానికి 2015 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఈ వ్యవహారంలో నిధులు దుర్వినియోగం కాలేదని 42 శిక్షణా కేంద్రాలను నెలకొల్పి 2,13,000 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరిగిందని సాక్ష్యాత్తు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ వారు సీమెన్స్, డిజైన్ టెక్ సంస్థ వ్యక్తులకు బెయిల్ మంజూరు చేస్తూ వ్యాఖ్యానించారని చెప్పారు. 2021 డిసెంబర్లో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసి ఇప్పటికి 20 నెలలు దాటిందని, ఇప్పటికి 30 మంది ని అరెస్టు చేసి నాలుగు సంస్థలతో దర్యాప్తు లు చేసినా ఒక్క చార్జిషీట్ వేయలేదన్నారు. శాస్త్రీ యంగా ఎంత నష్టం వచ్చిందో కనీసపు అంచనా కూడా ఈ ప్రభుత్వం చూపలేదని, ఆరోపించిన సొమ్ము ఎవరికి చేరింది, ఏ విధంగా చేరిందో కూడా స్పష్టం చేయలేదన్నారు. వీటిపై తాము వివ రాలు అడిగితే ఇప్పుడు విచారిస్తామని అంటు న్నారన్నారు. 40 సంవత్సరాల రాజకీయత జీవితం ఉన్న ఒక సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని ప్రజా క్షేత్రంలో ఎదుర్కొలేక చట్టాన్ని దుర్వినియోగం చేసి దర్యాప్తు సంస్థలను లొంగతీసుకుని రాజకీయ ప్రయోజనాల కోసం ప్రవేటు సైన్యంగా జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం సీఐడీని ఉపయోగించు కుంటున్నారని అన్నారు.

నారా చంద్రబాబు నాయుడు తన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తుంటే లేనిపోని ఆరోపణలు చేస్తూ వ్యవస్థలను ఉపయోగించుకుని అక్రమ అరెస్టకు ఈ ప్రభుత్వం పాల్పడుతోందని అన్నారు. తమ పార్టీకి న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, ప్రజాక్షేత్రంలోనే తాము పోరాటం చేస్తా మని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. వైఎస్. జగన్మోహన్రెడ్డి చేస్తున్న అరాచకాలు, దౌర్జన్యాలు, సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల సమయంలో జగన్కు బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూ స్తున్నారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, ఈశ్వర్ పేరేపి, ముని పొలిపల్లి ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టులో జగన్ ది పైశాచిన ఆనందం

**- అధినేతకు బెయిల్ రావాలని కోరుతూ గుంటూరులో దేగల ప్రభాకర్ ప్రత్యేక పూజలు**



గుంటూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి త్వరగా బెయిల్ రావాలని కోరుతూ గుంటూరులోని నాజ్సెంటర్లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో గుంటూరు నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కొబ్బరికాయలు కొట్టి ఆ దేవుడు ఆశీస్సులు తీసు కున్నారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాటా డుతూ... ప్రజా సంక్షేమాన్ని సీఎం జగన్ గాలికొదిలే శారని, ప్రతిపక్షాలపై కక్షసాధిం పులకే వైసీపీ పాలన పరిమితమైందని దుయ్య బట్టారు. చంద్రబాబుని ఎలాగైనా జైలులో ఉంచాలనేదే సీఎం జగన్ కుట్ర అని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా ఏ చట్టం ప్రకారం చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారు. రాజకీయ జీవితంలో మచ్చలేని చంద్రుడు నారా చంద్రబాబునాయుడు. ఆయనపై సీఎం జగన్ రాజ కీయ కక్ష సాధిస్తున్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారు. సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టిస్తున్నారు. ప్రతిపక్షాల ఉనికిని లేకుండా చేయాలని కుట్ర చేస్తున్నారు. చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు జగన్ కక్షసాధింపునకు పరాకాష్ట. దీనివల్ల పైశాచిక ఆనందం తప్ప ఏమీ సాధించ లేరు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికోసం పరితపించిన చంద్రబాబు కు అవినీతి మరక అంటించాలని కుట్రలు చేయడం దారుణమని అన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో సరైన తీర్పు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు, నగర పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులపై గళమెత్తిన కమలాపురం టీడీపీ నాయకులు



కమలాపురం (చైతన్యరథం) : తను 16 నెలలు జైలులో ఉన్నప్పుడు, ఎటువంటి అవినీతి మచ్చ లేని నారా చంద్రబాబు నాయుడుని ఎలాగైనా కనీసం ఒక్క రోజు అయిన జైలు లో ఉంచాలనే దురుద్దేశ్యంతో, రాజకీయ కక్షతో సీఐడీ,పోలీసు వ్యవస్థను ఉపయోగించు కొని ఒక్క సైకో లాగా వ్యవహరిస్తూ ఈ ముఖ్యమంత్రి రాక్షసానందం పొందుతున్నాడు. ప్రభుత్వాలు అనేవి మారుతూ వుంటాయి, అధికారం అనేది శాశ్వతం కాదని, ఇప్పుడు జరుగుతున్న ప్రతి అక్రమ కేసులకి రేపు పొద్దున సమాధానం ఇవ్వాల్సి వుంటుంది అనేది గుర్తుకు పెట్టుకోవాలని కమలాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రిని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో జిల్లా తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా, మండల అధ్యక్షులు రాఘవ రెడ్డి, మాజీ హాస్పిటల్ చైర్మన్ నరసింహారెడ్డి,గంగవరం ప్రసాద్ రెడ్డి, గండి నారాయణ, గుజ్జుల నారాయణ, పాచికలపాడు శేషారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చేన్న కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పై దాడులకు అంతం లేదా...

**- మాజీ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వేసిన ఫ్లెక్సీని తొలగించాలని అడిగిన దళితుల పై దాడి..**

**- నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మరెడ్డి**

మాచర్ల (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కించపరుస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులను రెచ్చగొట్టి ఏ విధంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని ఎందుకు వేస్తున్నారని అలా వేయటం పద్ధతి కాదు అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ వర్గా నికి చెందిన దేగల యాకోబు అనే వ్యక్తిపై వైసీపీ రౌడీలు విచక్షణారహితంగా దాడులకు తెగబట్టం దారుణం తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ కార్యక్రమం చేపట్టిన ఈ చిన్న ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంది అంటూ అడ్డుకునే పోలీసులు



మున్సిపల్ అధికారులకు అంబేద్కర్ కూడలిలో చంద్రబాబుకు వ్యతిరేకంగా వేసిన ఫ్లెక్సీ మీకు అభ్యంతర కరంగా లేదా అదే తెలుగుదేశం పార్టీ నాయ కులు జగన్ పై వేస్తే ఊరుకుంటారా పోలీసులు రెవెన్యూ పురపాలక సంఘ అధికారులు చట్టం అంద రికీ సమానంగా అని భావించి పని చేయాలి తప్ప ఒక పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తే రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి




రాష్ట్రంలో అవినీతిని ప్రశ్నించిన వారి పై తప్పుడు కేసులు దాడులు చేయటం సైకో పాలనలో ఓ సంస్కృతిగా పెట్టుకోవడం బాధాకరం మాజీ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వేసిన ఫ్లెక్సీని పురపాలక సంఘ పోలీసు అధికారులు వెంటనే తొలగి దీనికి పాల్పడినవాళ్ళ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



కర్నూలు పట్టణం లోని మౌర్య ఇన్ హోటల్ వద్ద ఉద్రిక్తత. నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకి నిరసనగా రోడ్డు పై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతరేకంగా నినాదాలు చేసిన ఉమ్మడి కర్నూల్ జిల్లా టీడీపీ నేతలు

# సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్ష సాధింపులా?

- రాష్ట్రం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించాల్సిన సమయమిది
- గుంటూరులో పార్టీ విస్తృతస్థాయి సమావేశం...
  పాల్గొన్న నందమూరి బాలకృష్ణ



గుంటూరు (చైతన్యరథం) : స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో అవినీతి జరిగిందని సృష్టించి టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేశారని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కక్ష సాధింపుతోనే కుట్ర చేశారని ఆరోపించారు. సంక్షేమాన్ని గాలికొదిలేసి ప్రతిపక్షాలపై కక్షసాధింపులే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. జగన్ జైలుకు వెళ్లొచ్చారని అందరినీ పంపాలని ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబుతోనే నేను అనే లోగోను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ....చంద్రబాబు, లోకేష్ బహిరంగ సభల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేక జగన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు మీద అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దుర్మార్గమని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ప్రతిపక్ష నేతలపై దాడులు, అక్రమ కేసులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో కీలక పాత్ర పోషించిన అధికారులను హక్కున చేర్చుకొని జగన్ రెడ్డి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా... కేవలం రాజకీయ కక్ష సాధింపుతోనే చంద్రబాబు నాయుడుపై సిఐడి సాయంతో కక్ష సాధింపుకు దిగుతున్నారని అన్నారు. చంద్రబాబు నిప్పులాంటి మనిషి అని... అటువంటి వ్యక్తి మీద జగన్‌రెడ్డి బురదజల్లి కడుక్కోమంటున్నారు.. ఆయన వెంట్రుక కూడా పీకలేరని అన్నారు. చంద్రబాబు అరెస్టును రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఖండిస్తున్నారని, పోరాటం చేసేందుకు సైతం తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు.

**పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ...**

45 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చలేని వ్యక్తి... జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలుగు జాతికి, తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తెచ్చినటువంటి వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఒక కేంద్ర బిందువుగా నిలబెట్టిన మహోన్నతుడు చంద్రబాబు అని అన్నారు. ఓటమి భయంతోనే ఓర్వలేక ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటైన స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్లు ద్వారా ఎంతో మంది విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఆ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా శిక్షణ పొంది ఉపాధిపొందిన విద్యార్థులు నేడు ఎంతో బాధపడుతున్నారని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోచుకున్న జగన్ రెడ్డి... తనపై ఉన్న అవినీతి కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే కేసులు పెడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఆయన కోరారు.

**మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ...**

ఫ్యాక్షనిస్టు పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వ బూటకపు కేసులకు భయపడేది లేదని... అరాచకాలపై పోరాటం ఆపేది లేదని పేర్కొన్నారు. నేరస్థుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏమవుతుందో అని ప్రజలంతా ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన చేతకానివాడు సీట్లు కూర్చుంటే ఏ విధంగా ఉంటుందో ప్రజానీకానికి జగన్ పూర్తిస్థాయిలో తెలియజేశారని దుయ్యబట్టారు.

చంద్రబాబు తప్పు చేశారంటే రాష్ట్ర ప్రజలతో పాటు దేశం కూడా నమ్మడం లేదని అన్నారు. చంద్రబాబు కోసం త్యాగాలకు సిద్ధపడాల్సిన సమయం ఆసన్నమైందని.. గతంలో చేసిన ధర్నాలు, నిరసనలు, రాస్తారోకో ఒకెత్తైతే.. ఇప్పటి నుంచి మరో ఎత్తు అని తెలిపారు. పోలీసులకు భయపడి వెనక్కి తగ్గితే పార్టీకి, నాయకులందరికీ నష్టం జరుగుతుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి వచ్చిన దగ్గర్నుంచి జగన్ తట్టుకోలేకపోతున్నారని.. ఓర్చుకోలేక అణచివేతలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలనే దుర్మార్గపు ఆలోచనకు జగన్ వచ్చారని మండిపడ్డారు. యువగళంతో ప్రజల మధ్య లోకేష్ మాస్ నాయకుడిగా ఎదిగారని.. అది చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని చెప్పారు. చంద్రబాబు, లోకేష్, అచ్చెన్నాయుడు సహా ముఖ్యనేతలను జైళ్లకు పంపించి ఎన్నికలకు వెళ్లాలనే ఉద్దేశంలో జగన్ ఉన్నారని.. ఆ పన్నాగాలు సాగవన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌ను పాతాళానికి తొక్కేసేందుకు గత ఎన్నికల్లో ఫ్యాన్‌కు ఓట్లేసిన వారితో సహా 5కోట్ల ఆంధ్రులు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు.

**పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ...**

జగన్ రెడ్డికి ఓటమి భయంతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని అన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ పక్షాన ఉన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదని హెచ్చరించారు. ఒక్క అవకాశమని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దోచుకోవడమే అజెండాగా పాలన సాగించారు... ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు.. దుష్ప్రచారాలు చేసి తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టి మీరు గెలవాలనుకుంటే అది సాధ్యపడదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుంది...

ఈరోజున ఎవరైతే దుర్మార్గంగా వ్యవహరించారో వారందరిని సాక్షాదారాలతో సహా జైలుకు పంపడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, యరపతినేని శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జులు మొహమ్మద్ నసీర్, కోవెలమూడి రవీంద్ర, వేగేసిన నరేంద్రవర్మ, జూలకంటి బ్రహ్మారెడ్డి, బూర్ల రామాంజనేయులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లి మాణిక్యరావు, దాసరి రాజామాస్టారు, చిట్టాబత్తిన చిట్టిబాబు, మన్నవ మోహన్ కృష్ణ, మానుకొండ శివప్రసాద్, మద్దిరాల ఇమ్మానుయేల్, కూచిపూడి విజయ, బుచ్చిరామ్ ప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, సుఖవాసి శ్రీనివాసరావు, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, అన్నాబత్తుని జయలక్ష్మి, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవలస స్థానిక దేవి గుడిలో ప్రత్యేక పూజలు చేసిన టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు



కొత్తవలస (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు హౌస్ కస్టడీ పిటిషన్‌పై నేడు ఏసీబీ కోర్టు తీర్పు రావాల్సివుండగా చంద్రబాబుకి బెయిల్ వచ్చే విధంగా మరియు ఆయనకు మనోధైర్యంతోపాటు ఆయురారోగ్యాలు చేకూరాలని రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ మరియు టీడీపీ రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్ ఆధ్వర్యంలో కొత్తవలస మండల కేంద్రంలో గల స్థానిక దేవి గుడిలో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు ద్వారా కుంకుమ అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కొత్తవలస మండలం పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, కొత్తవలస మండల తెలుగుయువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ రాజు (చిన్నా), క్లస్టర్ కోఆర్డినేటర్ పొట్నూరు వేంకట రత్నాజి, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కోరుపోలు అప్పారావు, కొత్తవలస మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ బొబ్బాది శ్రీనివాసరావు, విశాఖ టీడీపీ పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతి శివాజీ, నియోజకవర్గ వాణిజ్య విభాగసభ్యులు ఇమంది దేముడుబాబు, అయ్యారక సాధికార సమితి డైరెక్టర్ వీరపాత్రుడు, టీడీపీ నాయకులు గొంప దుర్గా ఉమేష్, బాదిరెడ్డి రమణ, ఎర్రవానిపాలెం లెంక ఈశ్వరరావు, దేశపాత్రునిపాలెం ఉగ్గిన రమణ, ఉత్తరాపల్లి శింగంపల్లి ప్రకాష్, నిమ్మలపాలెం బూత్ ఇంచార్జ్ గొంప పోతునాయుడు, సిరిమళ్ళ పైడిరాజు, లెంక గణేష్, కాశీ, రంధి నాగేశ్వరరావు, గేదెల అప్పలరాజు, మతల రమణ, దాసరి నాయుడు, రాష్ట్ర ఐటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని బతికించాలని పాటుపడుతున్న నాయకుడిని జైల్లో పెడతారా?

- తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్



విశాఖపట్నం (చైతన్యరథం) : తెదేపా అధినేత చంద్రబాబు నాయుడి అరెస్టు పక్కా ప్లాన్ ప్రకారం రాజకీయ కుట్రలో భాగంగా జరిగిందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్‌కుమార్ పేర్కొన్నారు. విశాఖపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజాస్వామ్యాన్ని బ్రతికించాలని పాటుపడుతున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై ఏమాత్రం విశ్వాసం లేని జగన్‌రెడ్డి రాష్ట్రంలో అరాచకపాలన సాగిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసి జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారు. లోకేష్‌ను కూడా విచారించాల్సి ఉంటుందని సీఐడీ అదనపు డీజీ అన్నారంటే ఇదంతా పక్కా ప్లాన్ ప్రకారమే చేస్తున్నారు. 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చి, 73 వేల మందికి ఉపాధి కల్పిస్తే స్కిల్ సెంటర్లు పెట్టలేదని ఎలా మాట్లాడుతారు? సీఐడీ అధికారుల మాటల్లోనే చంద్రబాబు నాయుడిని, తెదేపా నాయకులను ఇరికించాలన్న ఆలోచన ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది.

ఎఫ్.ఐ.ఆర్‌లో పేరు లేని వ్యక్తిని రాజకీయ కుట్రతో దుర్మార్గంగా ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తున్న సంగతి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. చంద్రబాబు నాయుడి అరెస్టు సుప్రీంకోర్టు నియమనిబంధనలకు విరుద్ధంగా జరిగింది. చంద్రబాబునాయుడిని అరెస్టు చేసిన రోజునే జగన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలయ్యింది. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదు. పులివెందుల ప్రజలు కూడా జగన్‌రెడ్డిని ఓడించడానికి ఎదురు చూస్తున్నారని విజయ్ అన్నారు.

# జగన్ తన గొయ్యి తనే తవ్వుకుంటున్నాడు

**- విశాఖ జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో నేతల మండిపాటు**



విశాఖపట్నం (చైతన్యరథం): ఇంత నీచమైన పాలన చరిత్రలో లేదు అని టీడీపీ నేత, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్ట్ నేపథ్యంలో జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. బాబుతో నేను అనే పోస్టర్‌ని టీడీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రావణాసురుడి నుండి రామరాజ్యం ఆశించడం తప్పు అని అన్నారు. ఇంత నీచమైన పాలన చరిత్రలో ఎప్పుడూ చూడలేదని, పోలీసులను జగన్ ప్రభుత్వం గుప్పెట్లో పెట్టుకుందన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం జగన్ కు తెలిసినంతగా ఎవరికి తెలియదన్నారు. చంద్రబాబును అక్రమ కేసులు ఇరికించి జగన్ తన గొయ్యి తనే తవ్వుకుంటున్నాడని అన్నారు. జగన్ జైలు పక్షి కాబట్టి చంద్రబాబును కూడా జైలులో ఉంచాలన్న ఉద్దేశంతోనే అక్రమ కేసులు బనాయించారని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ అనేది చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కాదని, గుజరాత్‌లో విజయవంతమైన ప్రాజెక్టుని ఇక్కడకు తేవాలని చంద్రబాబు భావించారు.. ఇందులో ఎటువంటి తప్పులేదని సిఐడికి కూడా తెలుసు... అసలేం జరిగిందో కూడా పీవీ రమేష్ తెలిపారు. అయినా అయినా ఈ ప్రభుత్వానికి బుద్ధిలేదని అయ్యన్న మండిపడ్డారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మందికి లబ్ధి కలిగిందన్నారు. పదిమంది మంచి కోరే వ్యక్తి చంద్రబాబు... అలాంటి చంద్రబాబుని జైలులో పెట్టడం దారుణమన్నారు. విశాఖలో వేల కోట్ల ప్రజాధనం దోచుకున్న వ్యక్తులు కూడా నేడు నీతులు చెబుతున్నారని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా స్పందించకపోవడం బాధాకరమన్నారు. పార్టీ కార్యకర్తలు యాక్షన్‌లోకి దిగాలి... వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ... పరిటాల రవి కేసులో మొద్దు శ్రీనుని జైలులో చంపించాడు జగన్... సొంత చిన్నాన్నను ఇంట్లోనే దారుణంగా చంపించిన జగన్... ఇప్పుడు చంద్రబాబును కూడా చంపాలని చూస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని, వెంటనే ఆయనను అక్కడి నుంచి తరలించాలన్నారు. చంద్రబాబు అరెస్టుపై వైసీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడటం దారుణమని బండారు వ్యాఖ్యానించారు. మంత్రి రోజా, గుడివాడ అమర్నాథ్ లాంటి వారు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. వైసీపీ నేతల అక్రమ బతుకులు గురించి ప్రజలందరికి తెలుసునని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ.... వైసీపీ నేతలు చంద్రబాబు పై బురదజల్లుతున్నారని, అవినీతిలేని కేసులో చంద్రబాబును కావాలనే ఇరికించారని అన్నారు. జగన్ రెడ్డి వ్యవస్థలను మ్యానెజ్ చేస్తూ కోర్టులను పక్కదారి పట్టిస్తున్నారని, ఈ అవినీతి ఆరోపణల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో టీడీపీ శ్రేణుల్ని, నేతల్ని ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తున్నారంటే ప్రభుత్వం ఎంత భయపడుతుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలపై పెట్టిన కేసులు ఎత్తివేసే బాధ్యత తీసుకుంటామని అనిత స్పష్టం చేశారు.

విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగ పూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ నీతికి నిజాయితీకి నెంబర్ వన్ నాయకులు ఎవరైనా ఉన్నారంటే ఆయన చంద్రబాబు నాయుడు ఒక్కరే అని అన్నారు ఏ1 జగన్ అయితే నెంబర్ 1 చంద్రబాబు నాయుడు విద్యార్థులకు బతుకు తెరువు కోసం పెట్టింది స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్కిల్ డెవలప్మెంట్ పెట్టి విద్యార్థులకు దేశ విదేశాల్లో రాష్ట్ర యువతకు ఉద్యోగాలు ఇచ్చింది చంద్రబాబు అని అన్నారు ఇసుక మాఫియా వాళ్ళకి , అవినీతికి పాల్పడే వారికి, బెట్టింగ్ లు ఆడేవాళ్ళకి స్కిల్ డెవలప్మెంట్ కోసం ఏం తెలుస్తుంది అని ప్రశ్నించారు మన తండ్రిని అన్యాయంగా జైల్లో పెట్టారు చంద్రబాబు నాయుడు లోకేష్ కు మద్దతుగా టిడిపి నాయకులు కార్యకర్తలు మద్దతుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఆరు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం, జగన్మోహన్ రెడ్డిని, వైసీపీ నాయకులను రాష్ట్ర ప్రజలు తరిమి తరిమి కొడతారు అని అన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది

**- చంద్రబాబు అరెస్టును ఖండించిన అఖిలపక్ష పార్టీల నేతలు**









అమరావతి (చైతన్యరథం): చంద్రబాబును అరెస్టు చేసిన తీరును అఖిలపక్ష పార్టీల నేతలు ఖండించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని నేతలు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని తుంగలోకి తొక్కిందని అఖిలపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆందోళనలపై ప్రయోగిస్తున్న నిర్బంధానికి వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తీరును ప్రతి ఒక్కరూ ఖండించారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బాగా తెలుసని అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. రాజమండ్రి జైలులో చంద్రబాబుకు ప్రాణహాని ఉందని అనుమానం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పోలీసులు వైసీపీ ప్రభుత్వ ఏజెంట్లుగా పని చేస్తున్నారని టీడీపీ, జనసేన, సీపీఎం, సీపీఐ నేతలు మండిపడ్డారు. చంద్రబాబుని అరెస్టు చేసిన తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదమన్నారు. ప్రజలకు మేలు చేయడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం పరితపించిన వ్యక్తి చంద్రబాబు అని వక్తలుక్త అభిప్రాయపడ్డారు. రాజమండ్రి జైలులో చంద్రబాబు నాయుడుకు ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ వ్యవహారంలో ఎటువంటి అవినీతి జరగలేదని, వైసీపీ ప్రభుత్వం కావాలనే తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబుని వేధిస్తోందని మండిపడ్డారు. నిజంగా చంద్రబాబు తప్పే చేసుంటే వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ల ఏం చేసిందని.. అప్పుడు కేసులు నమోదు చెయ్యొచ్చు కదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రాష్ట్రంలో అమలు కావడం లేదని టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య అన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో నేత బొం డా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుల్ని అణచివేస్తున్నారు. వ్యవస్థల్ని ఉపయోగించుకుని అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని కాపాడడానికి వైసీపీ నేతలు ఎంతో మేనేజ్ చేశారన్నారు. అవినీతిలో పూర్తిగా కూరుకుపోయిన వైసీపీ నాయకులు చంద్రబాబును అవినీతి పరుడని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల నిర్బంధం రాష్ట్రంలో పెరిగిందని అఖిలపక్ష నేతలు దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తే ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. సీబీఐ, ఈడీ, మనీ లాండరింగ్ కేసుల్లో ఉన్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రా న్ని ఏలుతుంటే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది అని జనసేన నేత పోతిన మహేశ్ అన్నారు. అవినీతిపై చర్యలు తీసుకోవాలే తప్ప.. ఈ రకంగా అరెస్టులు సరికాదు అని యావత్ దేశం ఖండిస్తోంది అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి అరెస్టు చేయడం సరికాదు. జగన్ మోహన్ రెడ్డి ప్రతీకారేచ్ఛతో పనిచేస్తున్నాడు. అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని అఖిలపక్ష రౌం డ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మానించారు. ప్రతిపక్ష నాయకుల పట్ల పోలీసులను ప్రయోగించి నిర్బంధించడం సరైంది కాదన్నారు. ప్రజా ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తే వైసీపీ ప్రభుత్వం తగినమూల్యం చెల్లిం చుకోవాల్సి వస్తోందని హెచ్చరించారు.

# కేసులు పెడితే భయపడేది లేదు

## ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతల సమావేశం





విజయవాడ (చైతన్యరథం) : పోరంకిలో ఉమ్మడి కృష్ణాజిల్లా టీడీపీ నేతల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, భవిష్యత్ కార్యచరణపై చర్చ జరిగింది. జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, టీడీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, నియంతపాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలని కోరారు. కేసులు పెడితే భయపడేది లేదని, నియంత పాలనపై పోరాటానికి సిద్ధంగా ఉన్నామని నేతలు స్పష్టం చేశారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ విజయవాడ నుంచి మచిలీపట్నం వెళ్లే రోడ్డుని నిరసనలతో స్తంభింపజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా టీడీపీ నేతలు పాల్గొన్నారు.

### చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు : ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



గుంటూరు (చైతన్యరథం): చంద్రబాబును తప్పుడు కేసులతో వైసీపీ ప్రభుత్వం జైల్లో పెట్టినా.. ఆయన అతి త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. చంద్రబాబు కోసం నేడు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో నిరసనలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రపంచ నేత అని కొనియాడారు. అటువంటి వ్యక్తినిక్తి ఇలా బాధ పెట్టడం దారుణమని అన్నారు. గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశానికి వచ్చిన ఉండవల్లి శ్రీదేవి మీడియాతో మాట్లాడారు.

చంద్రబాబుని ఫ్యా క్షనిస్టు, నేరగాడిలా అరెస్టు చేసి తరలించారని శ్రీదేవి వ్యాఖ్యానించారు. అయినా చంద్రబాబు బెదరకుండా కార్యకర్తల్లో ధైర్యం నింపారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం కావటం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. పులి ఒక అడుగు వెనక్కు వేస్తే భయపడినట్లు కాదని.. వైసీపీ నేతలు చంద్రబాబుపై వేస్తున్న రాళ్లతో ఓ భారీ కట్టడం నిర్మించవచ్చునన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ గెలిచి చంద్రబాబు సీఎం అవుతారని శ్రీదేవి విశ్వాసం వ్యక్తం చేశారు.

# త్వరలో పార్లమెంటు కొత్త భవనంలో ప్రత్యేక సమావేశాలు

- హౌస్ ఉద్యోగుల కోసం కొత్త యూనిఫాం..!
- సెప్టెంబరు 19 నుండి కొత్త భవనంలో కొనసాగనున్న సమావేశాలు



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రోజుకో కొత్త అంశాన్ని తెరపైకి తెస్తోంది. ఇప్పటికే జమిలి ఎన్నికలు, ఇండియా పేరు మార్పు, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు వంటి అంశాలు ప్రస్తుతం చర్చనీయాంశమవుతున్నాయి. ఇదే సమయంలో కేంద్రం మరో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మించిన నూతన పార్లమెంట్‌లో త్వరలో సమావేశాలు నిర్వహించబోతున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. కొత్త భవనంలో తొలిసారి సమావేశాలు నిర్వహిస్తున్న వేళ ఉద్యోగుల డ్రెస్ కోడ్ మార్చినట్లు తెలుస్తోంది. హౌస్ ఉద్యోగుల కోసం కొత్త యూనిఫామ్‌ను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

ఉద్యోగుల కొత్త వేషధారణ భారతీయ స్ఫూర్తితో ఉంటుందని పేర్కొన్నాయి. వారిచ్చిన సమాచారం మేరకు.. పార్లమెంట్ హౌస్‌లో ఉన్న మార్షల్స్ సఫారీ సూట్‌లకు బదులుగా క్రీమ్ కలర్ కుర్తాలు, పైజామా ధరిస్తారని తెలిసింది. దీంతోపాటు పీజీడీ (పార్లమెంటరీ గార్డ్ డైరెక్టరేట్) డ్రెస్‌లో కూడా మార్పు ఉంటుంది. అలాగే మహిళా ఉద్యోగులు కొత్త డిజైన్ చీరలు ధరిస్తారు. సెక్రటేరియట్ ఉద్యోగులు క్లోజ్డ్ నెక్ సూట్ స్థానంలో మెజెంటా లేదా డార్క్ పింక్ నెహ్రూ జాకెట్ ఉంటుంది. పార్లమెంట్ హౌస్‌లోని పురుష ఉద్యోగుల చొక్కాలు ముదురు గులాబీ రంగులో ఉంటాయి. వాటిపై తామర పువ్వు ఉంటుంది. ఆ చొక్కాకు అనుసంధంగా వారు ఖాకీ ప్యాంట్ ధరించనున్నారు. దీంతోపాటు ఉభయ సభల్లోని మార్షల్స్ మణిపురి తలపాగాలు ధరిస్తారు. పార్లమెంట్ భవనంలో భద్రతా సిబ్బంది వేషధారణ కూడా మారబోతోంది. సఫారీ సూట్‌లకు బదులుగా మిలటరీ తరహా దుస్తులు ధరించనున్నారు. ఉద్యోగుల కొత్త యూనిఫామ్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) రూపొందించింది.

సెప్టెంబర్ 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఐదురోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలకు కేంద్రం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 18వ తేదీన పాత భవనంలో సమావేశాలు ప్రారంభమవుతాయని, ఆ తర్వాత వినాయక చవితిని పురస్కరించుకొని సెప్టెంబర్ 19 నుంచి ఈ సమావేశాలు కొత్త భవనంలో కొనసాగుతాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. గణేశ్ చతుర్థి సందర్భంగా కొత్త భవనంలో పూజ నిర్వహించిన తర్వాత సమావేశాలను కొనసాగించనున్నారు. అయితే, ప్రత్యేక సమావేశాల అజెండాను మాత్రం ప్రభుత్వం వెల్లడించలేదు.

ఈ సమావేశాల అజెండా ఏంటో తెలియజేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు జమిలి ఎన్నికల కోసం ప్రత్యేక బిల్లు, ఇండియా పేరు మార్పు వంటి కీలక బిల్లులను కేంద్రం ఈ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ బిల్లులు ఆమోదం పొందితే నూతన పార్లమెంట్ మొదటి సమావేశంలోనే దేశ చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టినట్లవుతుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టు చేపట్టనున్న భారత్..



ఢిల్లీ : చంద్రయాన్-3 ప్రాజెక్టు విజయవంతం కావడంతో ప్రపంచదేశాలన్నీ భారత్‌ను ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఇటీవల సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు అదిత్య ఎల్1 ను కూడా విజయంతంగా ప్రయోగించింది. అయితే ఇప్పుడు భారత్ మరో సరికొత్త ప్రాజెక్టుకు సిద్ధమవుతోంది. అదే సముద్రయాన్. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టులో కీలకమైనటుంటి జలంతర్గామి మత్స్య-6000 తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఇందుకు సంబంధించిన అ సబ్ మెరైన్ ఫోటోలు, వీడియోలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియాలో పోస్టు చేశారు.

అలాగే సముద్ర గర్భ అన్వేషణలో భాగంగా తోడ్పడే మానవ సహిత జలంతర్గామి ఇదేనని పేర్కొన్నారు. అయితే ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసింది. ఇక ఈ ప్రాజెక్టు మొదలైనట్లైతే భారతదేశంలో మొట్టమొదటి మానవ సహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్కుతుంది.

సుముద్రంలోకి వెళ్లే ఆక్వానాట్‌లను ఆరు వేల మీటర్ల లోతు వరకు తీసుకువెళ్లడానికి ఓ గోళాకార నౌకను నిర్మించనున్నారు. ముందుగా ఇది 500 మీటర్ల లోతుకు మాత్రమే వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ మిషన్ కారణంగా సముద్ర గర్భంలోని పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగలేదని కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఇక తదుపరి ప్రయాణం సముద్రయాన్. ఇది చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీలో అభివృద్ధి అవుతున్న మత్స్య-6000 జలాంతర్గామి.

ఇండియా చేపడుతున్న టువంటి తొలి మానవ సహిత డీప్ ఓషన్ సముద్రయాన్‌లో భాగంగా దీన్ని తయారుచేస్తున్నారు. అయితే జలాంతర్గామిలో ముగ్గురు కూర్చొని.. సుమారు 6 కిలోమీటర్ల సముద్రపు లోతుకు చేరుకోవచ్చు. దీనివల్ల సముద్ర వనరులు, జీవ వైవిధ్యాన్ని సైతం అధ్యయనం చేయవచ్చు. అయితే ఈ వ్యవస్థ సముద్ర పర్యావరణానికి ఎటువంటి ముప్పు కలగించదని మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

## కలవరపెడుతున్న నిపా వైరస్

- కేరళలో ఇద్దరు మృతి



కేరళ : దేశంలో మరోసారి నిపా వైరస్ ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కేరళ లోని నిపా వైరస్ సోకి ఇద్దరు మృతి చెందడం కలకలం రేపుతోంది. దీంతో కేరళలోని వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. వైరస్ వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటంబ సభ్యులను వైద్యులు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లోకి చేర్చారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. గతంలో అందరిని వణికించిన నిపా వైరస్.. మళ్లీ కేరళలో ప్రబలుతుతోంది. నిపా వైరస్ సోకడం వల్ల ఇన్‌ఫెక్షన్ రావడంతో కోజికోడ్ జిల్లాలోని ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఉన్నత స్థాయి అధికారుల సమావేశం నిర్వహించి.. ప్రస్తుతం ఉన్న పరిస్థితిపై సమీక్ష చేశారు. ఒక ప్రైవేటు ఆసుపత్రిలోని నిఫా వైరస్ వల్ల ఇద్దరు మృతి చెందినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. 2018, 2021లో కూడా కోజికోడ్ జిల్లాలోనే నిపా వైరస్ వల్ల పలువురు మృతి చెందారు. ఈ నిపా వైరల్ అనేది భారత్‌లో 2001లో మొదటిసారిగా.. బెంగాల్‌లోని సిలిగురి అనే ప్రాంతంలో బయటపడింది. అ తర్వాత మళ్లీ 2007వ సంవత్సరంలో కేరళలో కనిపించింది. వాస్తవానికి ఈ నిపా వైరస్ ముందుగా మెదడుకు ఇన్ఫెక్షన్‌ను కలిగిస్తుంది, అ తర్వాత మెదడువాపునకు కారణమవుతుంది. అందుకోసమే.. దీన్ని ఒకరకం మెదడువాపుగా కూడా భావించారు. ఒక్కసారి ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశించాక.. సగటున తొమ్మిది రోజుల్లో.. నిర్దిష్టంగా చెప్పాలంటే.. 5 నుంచి 14 రోజుల్లో లక్షణాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత మెదడువాపు కారణంగా తలనొప్పి వస్తుంది. దీంతో తీవ్రమైన తలనొప్పి వల్ల కొంతమందిలో 24 గంటల నుంచి 48 గంటల్లో కోమాలోకి దారి తీయవచ్చు. అయితే ఈ వైరస్ సోకిన వారిలో జ్వరం, ఒళ్లు నొప్పులు, వికారం, వాంతులు కనిపించవచ్చు. అలాగే శరీరంలో దీర్ఘకాలికంగా వైరస్ ఉంటే.. మూర్ఛ, ప్రవర్తనలో మార్పులు కూడా కనిపిస్తాయి.

మెడ బిగుసుపోవడం, వెలుగును చూడలేకపోవడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే కొందరిలో అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్‌లో ఊపిరి కూడా అందకపోవచ్చు. మరో విషయం ఏంటంటే గుండె కండరానికి ఇన్‌ఫ్లమేషన్‌కు దారి తీసే అవకాశం ఉంటుంది. ఇంకా అరుదుగా కొంతమందిలో లక్షణాలేవీ కనిపించకుండానే అకస్మాత్తుగా మరణం కూడా వచ్చే అవకాశం ఉంటుంది.

### చంద్రబాబు అరెస్ట్‌ను ఖండించిన అఖిలేష్ యాదవ్



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్ట్‌పై ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు స్పందిస్తున్నారు. ముందుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరు సరికాదని అన్నారు. ఇప్పుడు తాజాగా యూపీ మాజీ సీఎం, ఎస్పీ (సమాజ్ వాది పార్టీ) అధినేత అఖిలేష్ యాదవ్ ... చంద్రబాబు అరెస్ట్‌పై ట్వీట్ చేశారు. ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం ఇప్పుడు కేంద్రం నుంచి రాష్ట్రాల వరకు ట్రెండ్‌గా మారిందన్నారు. ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టడం నిరంకుశ పాలకుల విధానమని.. ప్రజాస్వామ్యంలో దీనికి తావు లేదని తెలిపారు. రాజకీయాల్లో ఇలాంటి విషయాలకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందనే విషయం బీజేపీ, వారి అవకాశవాద స్నేహితులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. స్వార్థపూరిత బీజేపీ ఎవరికీ రాజకీయ మిత్రుడు కాదంటూ చంద్రబాబును టాగ్ చేస్తూ అఖిలేష్ యాదవ్ ట్వీట్ చేశారు. చంద్రబాబు అరెస్ట్‌పై స్పందించిన ఇండియా కూటమిలోని రెండవ నేత అఖిలేష్ యాదవ్.

### కక్ష సాధింపులో భాగమే చంద్రబాబు అరెస్టు : కుమారస్వామి



రాజమహేంద్రవరం : కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి.. నారా లోకేష్ కి ఫోన్ చేసి పరామర్శించారు. కక్ష సాధింపులో భాగంగానే చంద్రబాబు నాయుడుని తప్పుడు కేసులో అరెస్టు చేశారన్నారు. న్యాయం జరుగుతుందని లోకేష్ కి ధైర్యం చెప్పారు.

### చంద్రబాబు అరెస్టును ఖండించిన శిరోమణి అకాలీదళ్



చండీఘర్ : తేదేపా అధినేత చంద్రబాబు అరెస్టును శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ ఖండించారు. చంద్రబాబును జైలులో చూడాల్సి రావడం దురదృష్టకరమన్నారు. బూటకపు అభియోగాలతో చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. ప్రజాస్వామ్యంలో కక్షసాధింపు చర్యలు మంచిది కాదన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్ రూపశిల్పి చంద్రబాబు అన్నారు. చంద్రబాబు అరెస్టును అందరూ ఖండించాలన్నారు.

## పొలాల్లో విమానం ఎమర్జెన్సీ ల్యాండిగ్




రష్యాలో 170 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ విమానం పొలాల్లో ఎమర్జెన్సీ ల్యాండ్ అయింది. ఉరల్ ఎయిర్ లైన్స్‌కి చెందిన ఎయిర్‌బస్ ఏ320 విమానం మంగళవారం ఉదయం రష్యాలోని రిసార్ట్ సిటీగా పేరుపొందిన సోచి నుంచి ఒమస్క్ నగరానికి బయల్దేరింది. అయితే మార్గమధ్యంలో విమానంలోని హైడ్రాలిక్స్ సిస్టమ్‌లో లోపం తలెత్తింది. ఆ విమానాన్ని నోవోసిబిర్స్‌కు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే ఎయిర్ పోర్టులో దించేందుకు ప్రయత్నం చేసినా ఆ విమానం రన్‌వే వరకు వెళ్లలేకపోయింది. దీంతో నోవోసిబిర్స్క్ ప్రాంతంలోని ఉబిన్స్కి జిల్లాలోని కామెనేకి గ్రామం దగ్గర ఉన్న పొలాల్లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు పైలట్లు. విమానంలో విమానంలో మొత్తం 167మంది ప్రయాణికులు ఉండగా, ఇందులో 23 మంది చిన్నారులు కూడా ఉన్నారు. అయితే ఎమర్జెన్సీగా పొలంలో దిగినా ఆ విమానం ముక్కలు కాలేదు.. ఎలాంటి అగ్నిప్రమాదం కూడా జరగలేదు. దీంతో విమానం నుంచి ప్రయాణికులందరూ సేఫ్‌గా బయకు వచ్చారు. ఆ పొలాల్లోనే ప్రస్తుతం వాళ్లంతా ఎదురుచూస్తున్నారు. స్థానిక మీడియా సమాచారం ప్రకారం.. ఈ ఘటనలో విమానంలో ఎవ్వరూ గాయపడలేదు. ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు,అధికారులు స్పాట్‌కి చేరుకున్నారు. ప్రయాణికులను ఇతర మార్గాలలో వారి గమ్యస్థానాలలో చేర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఏరులై పారిన రెడ్ వైన్..!



వీధుల్లో రెడ్ వైన్ ప్రవహించింది. భారీ వర్షాలు వచ్చినప్పుడు నదులు పొంగి పొటెత్తి నదులు పొంగి వీధుల్లో ప్రవహిస్తే ఎలా ఉంటుందో అచ్చంగా అలా రెడ్ వైన నది వీధుల్లో నదిలా ప్రవహించింది. పోర్చుగల్‌లోని ఓ పట్టణంలోని వీధిలో ఏకంగా 2.2 మిలియన్ లీటర్ల రెడ్ వైన్ వీధిలో నదిలా ప్రవహించింది. ఈ రెడ్ వైన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఒలింపిక్‌లో స్విమ్మింగ్ పూల్ ఉండే పరిమాణంలో రెడ్ వైన్ నది కనిపిస్తోంది. పోర్చుగీస్‌లోని సావో లోరెంకో డి బైరోలోని వైన్ తయారీ పరిశ్రమలో 600,000 గ్యాలన్ల మద్యాన్ని నిల్వచేసిన బారెల్స్ ఊహించని విధంగా కూలిపోవడంతో ఈ సంఘటన జరిగింది. నదీలా మాదిరిగా రెడ్ వైన్ వీధుల్లో ప్రవహించింది. లీక్ అయిన ఈ రెడ్ వైన్ ఒలింపిక్-స్విమ్మింగ్ పూల్‌ని తలపిస్తోంది. వైన్‌ని ఆపడానికి అగ్నిమాపక విభాగం ప్రయత్నించింది. అయినా సాధ్యంకాలేదు. కానీ అనాడియా ఫైర్ డిపార్ట్‌మెంట్ ఈ రెడ్ వైన్ వరదను సెర్టిమా నదిలో కలవకుండా వేరే మార్గానికి మళ్లించింది. అక్కడి నుంచి వైన్ ప్రవాహం సమీపంలోని పొలంలోకి వెళ్లిందని స్థానిక మీడియాను ఉటంకిస్తూ న్యూయార్క్ పోస్ట్ పేర్కొంది.

## ద్వైపాక్షిక బంధం బలోపేతంపై మోదీతో చర్చించా: జో బైడెన్



మానవ హక్కుల పరిరక్షణ, స్వేచ్ఛాయుత అంశాలపై జీ20 వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. ఢిల్లీలో జీ20 సదస్సులో పాల్గొన్న అనంతరం వియత్నాంలో పర్యటిస్తున్న బైడెన్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశం శక్తిమంతంగా, సుసంపన్నంగా నిర్మించడానికి అవసరమైన మానవ హక్కులను గౌరవించాల్సిన ప్రాధాన్యతను, పౌర సమాజం పోషించే కీలక పాత్రను, పత్రికా స్వేచ్ఛను గురించి ఎప్పటిలాగే మోదీతో తాను విస్తృతంగా చర్చించానని చెప్పారు. భారత్-అమెరికా భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే చర్యలపై తాము సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. రక్షణ భాగస్వామ్యంలో ద్వైపాక్షిర బంధాన్ని మరింత పటిష్టపరిచేందుకు కట్టుబడి ఉండాలని ఇరు నేతల సమావేశంలో చర్చలు జరిగాయి. ఈ ఏడాది జూన్‌లో మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య నెలకొన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలపై తాము చర్చించామని బైడెన్ చెప్పారు.

## దౌత్యకార్యాలయాన్ని మూసివేయాలని.. ట్రూడోకి బెదిరింపు కాల్

**- విమానంలో సాంకేతిక లోపంతో భారత్‌లోనే ఉన్న ట్రూడో ప్రతినిధుల బృంధం**



కెనడాలో కొనసాగుతోన్న ఖలిస్థానీ సానుభూతిపరుల దుశ్చర్యలపై మిలిటెంట్ గ్రూపుల బెదిరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా ఒట్టావాలోని భారత దౌత్య కార్యాలయాన్ని మూసివేయాలని మంగళవారం బెదిరింపు కాల్ వచ్చిందని మీడియా కథనాలు పేర్కొన్నాయి. అలాగే హై కమిషనర్‌ను వెనక్కి రప్పించాలని ఆ కాల్‌లో హెచ్చరించినట్లు తెలుస్తోంది. జీ20 సదస్సులో భాగంగా భారత ప్రధాని మోదీతో జస్టిన్ ట్రూడో సమావేశమైన రెండు రోజుల తర్వాత ఈ కాల్ రావడం గమనార్హం. 48 గంటల్లో ఇది రెండో కాల్ అని సమాచారం. భారత్ పర్యటనలో ట్రూడో ఇబ్బందిగా కనిపించడానికి భారత ప్రభుత్వ వైఖరే కారణమని మిలిటెంట్ గ్రూప్ ఆరోపించింది. వెంటనే తన రాయబారిని వెనక్కి పిలవకపోతే.. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మిలిటెంట్ గ్రూప్‌లపై మేం వినిపిస్తోన్న వాదనలు వాస్తవమని ఇప్పుడు రుజువైంది. ఈ కాల్స్ కెనడా నుంచి వస్తున్నాయి. ఇందుకు కెనడా నాయకత్వానిదే బాధ్యత' అని వ్యాఖ్యానించాయి. కెనడాలో ఖలిస్థానీ సానుభూతిపరుల ఆందోళనలపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ... ట్రూడో ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే జీ20 సదస్సుకు వచ్చిన ట్రూడో పర్యటన సాంతం అసౌకర్యంగానే కనిపించారు. అలాగే సదస్సు ముగిసిన వెంటనే ఆయన తిరుగు ప్రయాణం కావాల్సి ఉంది. కానీ, విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో కెనడా ప్రధానితో సహా ఆ దేశ ప్రతినిధులంతా మంగళవారం కూడా భారత్‌లోనే ఉండాల్సి వచ్చింది.

## తూర్పు లిబియాలో భారీ వరదలు ముంచెత్తాయి

**- 3 వేల మందికి పైగా మృతి, వేలది మంది గల్లంతు**





భారీ తుపాను, ఎడతెరిపి లేని వానల కారణంగా వరదలు సంభవించడంతో తూర్పు లిబియా దేశంలోవరదలు ముంచెత్తాయి. డెర్నా నగరంలో 3వేల మంది మరణించారని, వేలాదిమంది వరదల్లో గల్లంతు అయ్యారని తూర్పు లిబియా అధికారులు చెప్పారు. డెర్నా పైన ఉన్న డ్యామ్‌లు కూలడంతోనే ఈ విపత్తు సంభవించినట్లు లిబియన్ నేషనల్ అర్మీ (ఎల్ఎన్ఏ) తెలిపింది. వరదల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సముద్రంలోకి కొట్టుకుపోయినట్టు పేర్కొంది.

ఈ విపత్తులో 3వేల మందికిపైగా మరణించారని, వేలాదిమంది గల్లంతయ్యారని తూర్పు ప్రాంత అధికారులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు పేర్కొన్నారు. వరద 10 అడుగుల మేర ముంచెత్తినట్టు స్థానికులు తెలిపారు. పశ్చిమ డెర్నా ధ్వంసమైన రోడ్లు, కుప్పకూలిన ఇళ్లతో భయానకంగా ఉన్న దృశ్యాలు సోషల్ మీడియాను ముంచెత్తుతున్నాయి. విద్యుత్? లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆహారం లేక ఆకలితో అలమటిస్తున్నారు. దేశంలో మరికొన్ని రోజులపాటు భారీ వర్షాలు పడనున్నట్లు తెలిపింది. తూర్పు లిబియా ఆరోగ్యశాఖ మంత్రి ఒత్మాన్ అబ్దుల్ జలీల్ సోమవారం మధ్యాహ్నం తెలిపారు. మధ్యధరా తుపాన్ డేనియల్ లిబియాలో వినాశనానికి కారణమైంది. ఈ తుపాన్ ప్రభావం వల్ల ఉత్తర ఆఫ్రికా దేశంలోని తీర పట్టణాల్లో వ్యవసాయభూములు వరదనీటితో మునిగిపోయాయి. డెర్నా పట్టణంలోని నదిపై ఉన్న ఆనకట్ట వరదలతో కూలిపోవడంతో విపత్తు సంభవించిందని లిబియా నేషనల్ ఆర్మీ ప్రతినిధి అహ్మద్ మిస్మారీ చెప్పారు. ఈ వరద విపత్తులో గల్లంతైన వారి సంఖ్య 6 వేలమంది దాకా ఉంటుందని ఆర్మీ ప్రతినిధి పేర్కొన్నారు.

## రష్యాలోకి ప్రవేశించిన కిమ్



ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ భారీ సాయుధ రైల్లో దాదాపు 1,180 కి.మీ, 20 గంటలకు పైగా ప్రయాణించి రష్యాలోకి ప్రవేశించారు. ఆయన ఆదివారం మధ్యాహ్నం ప్యాంగ్యాంగ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని రష్యా వర్గాలు ధ్రువీకరించాయి. ఆయన నేడు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ కానున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కోసం రష్యాకు భారీ స్థాయిలో శతఘ్ని గుండ్లు, ఇతర మందుగుండు సామగ్రి అవసరం ఉంది. దీనికి సంబంధించి కిమ్‌తో ఇప్పుడు ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంది. మరోవైపు కిమ్‌తో పుతిన్ భేటీపై క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పందించారు. తాము అమెరికా హెచ్చరికలను పట్టించుకోమన్నారు. మరోవైపు అంతర్జాతీయంగా ఏకాకి కావడంతోనే రష్యా-ఉత్తరకొరియాలు జట్టు కట్టాయని అమెరికా విదేశాంగ శాఖ ఎద్దేవా చేసింది.



**ఈ రైలుపేరు తయాంఘో.. దిని వేగం గంటకు 50 కిలోమీటర్ల...**

ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ప్రయాణించిన రైలుకు చాలా ప్రత్యేకతలున్నాయి. ఈ రైలు కేవలం గంటకు 50కిలో మీటర్ల వేగంతోనే ప్రయాణిస్తుంది. ఎందుకంటే దీనికి భారీగా సాయుధ కవచాలు అమర్చి ఉండటంతో ఆ బరువుకు వేగంగా వెళ్లలేదు. ఈ రైలుపేరు తయాంఘో... అంటే కొరియా భాషలో సూర్యుడు అని అర్థం. ఉత్తర కొరియా వ్యవస్థాపకుడు కిమ్ ఇల్ సంగ్‌కు గుర్తుగా ఈ పేరుపెట్టారు. ఆయన కాలం నుంచే ఉత్తర కొరియా నేతలు సుదూర ప్రయాణాలను రైల్లోనే చేయడం మొదలుపెట్టారు. ఆయన వియత్నాం, తూర్పు ఐరోపా ఖండంలో రైలు యాత్రలు చేశారు. ఈ రైలుకు భారీగా సాయుధ దళాల రక్షణ ఉంటుంది. వీరు ముందు స్టేషన్లు, మార్గాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుంటారు. ఇక కిమ్ తండ్రి కిమ్ జోంగ్ ఇల్‌కు విమానాలంటే భయం. అందుకే ఆయన పూర్తిగా రైలుపైనే ఆధారపడ్డారు. 2001లో ఆయన మాస్కో వెళ్లి చర్చలు జరపడానికి 10 రోజులపాటు రైల్లో ప్రయాణించారు. ప్రస్తుత నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం అవసరమైతే విమానాల్లో కూడా ప్రయాణిస్తారు.

ఉత్తర కొరియా నేతల ప్రైవేటు రైల్లో విలాసాలకు లోటులేదు. ఇందులో రష్యన్, చైనీస్, కొరియన్, జపనీస్, ఫ్రెంచి వంటకాలను సిద్ధంగా ఉంచుతారు. ఈ విషయాన్ని 2001లో కిమ్ జోంగ్ ఇల్‌తో ప్రయాణించిన రష్యన్ కమాండర్ వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత ఖరీదైన రెడ్ వైన్లు కూడా దీనిలో అందుబాటులో ఉంటాయి. పుతిన్ 'ప్రైవేటు రైల్లో కూడా ఇన్ని సౌకర్యాలుండను. ఉత్తర కొరియా పాలకుల రైల్లో దాదాపు 90 కోచ్‌లు ఉంటాయి. కాన్ఫరెన్స్ రూమ్, ఆడియన్స్ ఛాంబర్, బెడ్‌రూమ్స్, శాటిలైట్ ఫోన్స్, ఫ్లాట్ స్క్రీన్ టెలివిజన్లు ఉంటాయని దక్షిణ కొరియా పత్రిక 2009లో కథనం వెలువరించింది.